పెద్దకథ:

# సుశీల

## ఘట్టి కృష్ణమూర్తి

## 1

ఆమె పేరు సుశీల. అతడు సుగుణభూషణరావు. సుశీల తండ్రి పద్మనాభరావుగారు జిల్లా జెడ్జిచేసి కొద్ది సెలవుకు పూర్వమే పింఛను పుచ్చుకున్నవాడు. ఆస్తిపాస్తుల విషయంలో ఆయన మొదట్నించీ జాగ్రత్తగల మనిషే అనాలి. భూవసతి యెంత వున్నదో ఖచ్చితంగా తెలియకపోయినా, బెజవాడలో మూడు మేడలున్నయ్; ఒక దాంట్లో తాము ఉంటూ రెండు అద్దెకిచ్చివున్నారు. మద్రాసులో వున్న మరొక మేడను ఏదో బ్యాంకు ఆఫీసుకి అద్దెకిచ్చారు. మొత్తంమీద సంవత్సరానికి ఆరు వేలదాకా వారికి యిళ్లమీదనే ఆదాయం వస్తుందంటారు తెలిసినవాళ్లు.

పద్మనాభరావుగారికి పుత్రసంతానం లేదు, ఇద్దరే ఆడపిల్లలు. సుశీల రెండో కూతురు. పెద్ద అమ్మాయిని బెంగుళూరులో యిచ్చారు. అతగాడు ఈమధ్యనే 'ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసు'లో నెగ్గాడట. రెండవ కుమార్తెను ఆంధ్రలోనే వొక సంపన్నుల యింట్లో యివ్వాలని ఆలోచించుతూ వుండగా సుగుణభూషణుడి తండ్రి శ్రీనివాసరావుగారితో పరిచయమైంది—

శ్రీనివాసరావుగారు మొదట్లో అంత కలవాడు కాకపోయినా స్వప్రయోజకత్వం వల్లనే వొక లక్షాధికారి కాగల్గాడు. వారిది బెజవాడ దగ్గర్లోనే వొక గ్రామం. బ్రతుకు తెరువు చూసుకోవడంకోసం పైపంచతో పట్టణానికి వచ్చాడు. కొందరి మిత్రుల ప్రోత్సాహం వల్లనైతే నేం, అప్పట్లో ఆయన కదే ఉత్తమంగా తోచడంవల్లనైతే నేం కంట్రాక్టు వ్యాపారంలో కాలు పెట్టాడు. ఆనాడే కుడిభుజం అదిరింది. ఆర్జనకు నాందీ పలికింది. కాలచక్రంతో పాటే శ్రీనివాసరావుగారి జీవితచక్రం దశలు దాటుకుంటూ అప్రతిహతంగా అభ్యుదయ మార్గాన పురోగమించింది. ఈనాడు ఆంధ్రలోగల అదృష్టవంతులలో శ్రీనివాసరావుగారొకరు. ఒక చిన్న అరడుగుల వంతెననించి అరవైలక్షల విలువగల వొక బ్రిడ్జివరకూ జరిగిన కాంట్రాక్టుల్లో ఆయనకు భాగం వుంటూనే వచ్చింది. ఆయన స్వంతం అని చెప్పుకోదగినవే మూడుబస్సులు ఇప్పటికీ వొక పెద్దలైనుమీద నిరుపద్రవంగా ప్రయాణీకుల్ని చేరవేస్తూనే వున్నయ్. ఇదిగాక ఒక పెట్రోల్ బంకులో భాగం, పేరుమోగిన ఒక హోటల్లో వాటాకూడా వున్నట్టు జనానీకానికి తెలిసిన సత్యమే.

శ్రీనివాసరావుగారికి సుగుణభూషణరావు ఒక్కడే కొడుకు కావడంవల్ల ఆస్తికంతకీ అతడే అధికారి కాగలడనే ఆశ కలిగింది పద్మనాభంగారికి. అంతకుముందు నించీ తానెవ్వరికోసం యీ ఆంధ్రావని అంతా గాలించాలనుకొంటున్నాడో అతను తానున్న పట్టణంలోనే వెలయడం ఆయనకు బ్రహ్మానందమయ్యింది. వెతగబోయిన తీగ కాలికి తగిలిందనుకున్నాడు.

అప్పటికి సుగుణభూషణుడు బెజవాడ కాలేజీలోనే బి. ఏ. సీనియర్ చదువుతున్నాడు. అక్కడే ఇంటర్ సీనియర్‌లో చదువుతున్న సుశీలకు అతణ్ణి యేదోవిధాన పరిచయం చెయ్యాలనే పద్మనాభంగారి ప్రయత్నం సఫలమయింది. శ్రీనివాసరావుగారితో పరిచయమూ మరింత బలపడింది. అడపాదడపా యేదో పని కల్పించుకుని కాలేజీకి వెళ్లి అతణ్ణిగురించిన వివరాలన్నీ స్వయంగా తెల్సుకున్నాడు పద్మనాభంగారు -

అతను క్లాసులో చురుగ్గానే వుంటాడని, మార్కులుకూడా 1, 2, తరగతులలోనే యింతవరకూ వస్తావున్నాయని, కాలేజీలో జరిగే వార్షికోత్సవాల సందర్భంలోగానీ, మరి యితర సమావేశాల విషయంలోగానీ సుగుణభూషణుడు పాల్గొన్నవే చాలావరకూ వున్నయ్యని, నాటకాలు, వ్యాసాలు ఉపన్యాసాలలో గత మూడుసంవత్సరాల నించీ యితడిదే మొదటి బహుమానమని - వొకనాటిరాత్రి యివ్వన్నీ సుశీలకు విన్పించాడు పద్మనాభంగారు -

"మన ఆంధ్రలో యింతకంటే మంచి సంబంధం దొరకడం కష్టం. నువ్వు సరేనంటే మిగతా విషయాలన్నీ శ్రీనివాసరావుగారితో అడిగి తేల్చుకుంటానన్నాడు.

ఆమెన్నాడు అతణ్ణిగురించి సుశీల కొన్ని తెలుసుకున్నది కాలేజీ విద్యార్థినుల సహాయంతో—ఆ సంగతే తండ్రికి చెప్పి తన కతడంటే ఇష్టంలేదన్నట్టు తేల్చింది - మొత్తంమీద చదువులో తెలివిగలవాడేనన్నది. కాని పుస్తకాలపురుగై యెప్పుడూ చదువుతూ వుండడంవల్ల ప్రపంచజ్ఞానం అంతగా అలవడలేదన్నది. అతడికి లెక్కలన్నా, సైన్సన్నా గొంతులో వెలక్కాయ పడుతుందన్నది. అందుకనే మూడవ పార్టులో తెలుగు అభిమాన భాషగా తీసుకుని చదవడంవల్ల బయటి ప్రపంచానికి అతడెన్నడూ పనికిరాడన్నది. ఆ భాషలో చదివే ప్రాచీనగ్రంథాలతోపాటు కొన్ని మూఢవిశ్వాసాలుకూడా వారిలో పాతుకుపోయే ప్రమాదం వున్నది. నాగరక జీవితానికి అలవాటుపడే తాహతు వారికి ఉండదన్నది. దీనికి ముందడుగు వేయలేరు, అటువంటి వారితో బ్రతకడం నరకతుల్యమే నని తేల్చింది సుశీల.

—అయినా పద్మనాభంగారు కూతురి అభిప్రాయాలకు భిన్నంగా యిలా చెప్పుకుపోయారు—

"శ్రీనివాసరావుగారీ పట్టణంలోగల పెద్దమనుష్యుల్లో వొకరు. స్వప్రయోజకత్వం వల్ల పైకివచ్చినవాడు. బొత్తిగా వొక డిగ్రీ అన్నా వుండకపోతే బాగుండదనే వుద్దేశ్యంతోనే కొడుకుని బి. ఏ. చదివించాడు. కాని అతను ఉద్యోగంచేసి సంపాదించాలనే మాటలేదు. పరీక్షులైన మొన్నాటి నించే కొడుక్కి కూడా తనతోపాటే యీ వ్యాపారంలో అనుభవం గడింపచెయ్యాలని ఆయన కోరిక. గ్రూపులు యేవైతే నేం; ఇంతటి ఆస్తికి వారసుడు కాగలవాడు అక్షరజ్ఞానం కలిగి తన వ్యవహారం చక్క

తట్టుకో గల్గినవాడై వుంటేచాలు. ప్రపంచపు వడకల్ని అర్థంచేసుకో గలిగితే అతడే జీవితాన్ని చక్కదిద్దుకుంటాడు. అతని అభిరుచులేమిటో యీ నాడే వూహించుకుని నిరుత్సాహపడడం అంత బాగుండదేమో..." అని.

"అదికాదు నాన్నా, పదిమందిలో సరదాగా తిరగడమన్నా, కబుర్లు చెప్పడమన్నా అతను చెడ్డ అసహ్యించుకొంటాడట!" అన్నది సుశీల.

"అలా కాదమ్మా, చదువుకునే విద్యార్థికి యెవ్వరితో అవసరాలుంటయ్ చెప్పు! నాలుగు రోజులుపోతే అందరూ అతని దగ్గిరకే వస్తారుగదా!" అంటూ మనసులో మోసులెత్తిన ఆశలను కళ్ళల్లో కనబరుస్తూ కూతురి మొహంలోకి చూశాడు పద్మనాభంగారు. "నువ్వన్నింటికీ యిలాగే చెబుతావు అతని కసలు ప్రపంచజ్ఞానమే లేదంటేను" అని సణుక్కుంటూ అక్కణ్నుంచి లేచి వెళ్లింది సుశీల. 'ఇంకా చిన్నతనం' అని గొణుక్కుంటూ తల పంకించి వూరుకున్నాడు జడ్జీ గారు—

## 2

శ్రీనివాసరావుగారి మేడ, ఆ పేటలో పెద్దవారి యిళ్ళవరసలోనే వున్నది. తాను ముమ్మరంగా కాంట్రాక్టు వ్యాపారంచేసే రోజుల్లోనే సిమెంటుతోను, ఇనుముతోను పోతపోయించి కట్టించాడు. ఆ వీధి మలుపు తిరిగేసరికే రెండు ఫర్లాంగుల దూరానికి పచ్చని దీపంవెలిగే ఆర్చి వొకటి, ఆ దీపం 'కిందుగా ధర్మనిలయం, అనే పంచరంగుల అక్షరాలు ఎవ్వరినైనా యిట్టే ఆకర్షించేయగలవు.

సైకిల్ రిక్షా సిమెంటు రోడ్డుమీద సాఫీగా సాగిపోతుంటే తాపీగా యేదో ఆలోచించుకుంటున్న జడ్జీగారు 'ధర్మనిలయాన్కి కొచ్చాం బాబూ!' అనే రిక్షావాడి అదిలింపుతో తుళ్ళిపడి, కొంకికర్ర కింద మోపి అడుగు రోడ్డుమీద పెట్టారు.

ఒక్క గడియసేపు లోపలకు చొరబడడానికి సందేహించారు. దానికి తగిన కారణంకూడా లేకపోలేదు. ప్రస్తుతం తనువికాంతంగా సంప్రదించడానికి శ్రీనివాసరావుగారింటికి వచ్చాడు. కాని లోపల నలుగురైదుగురు వ్యవహారం తేల్చుకునే ధోరణిలో మాట్లాడుకు పోతున్నారు. ఇప్పుడు తాను హఠాత్తుగా అడుగుపెట్టే వారి సంప్రదింపులకు భంగం కలిగించడమూ, వెనక్కు నడవడమూ, అని వో ఘడియసేపు గుంజాటన పడ్డారాయన—

శ్రీనివాసరావుగారిని ప్రస్తుతం వొకటే సమస్య యెదుర్కొంటున్నది. తాత్కాలికంగానైనా రాజధాని విజయవాడ గుంటూరుల ప్రాంతానికి రాకపోవడంతో తాను అంతకుముందునించీ వేసుకొంటున్న కొన్ని సమగ్రమైన పథకాలకు భంగం వాటిల్లింది. దీనిని ఇంతటితోనే మడిచిపెట్టి వూరుకోవడమా లేక ఏదోవొక మార్గాన సాఫల్యం సంపాదించడమా అనేది ఒక సమస్య. తనలాటివాడు—జిల్లాలో ప్రముఖ కంట్రాక్టర్లలో వొకడుగా పేరుపొందినవాడు—తాత్కాలిక విఘాతాలవల్ల నిరుత్సాహుడై చేతులు ముడుచుక్కూర్చోవడం ప్రాణహానికంటే భయంకరంగా తోచింది. అదే సమస్యకు పరిష్కారావకాశంకోసం తోటివారు అయిదుగురితో సంభావణలు సాగిస్తున్నాడు ప్రస్తుతం. వారి సంప్రదింపులలో ప్రపంచ రాజకీయాలదగ్గిర్నుంచీ, స్వతంత్ర దేశాలు, రాష్ట్రాల అవతరణ, రాజధానుల నిర్మాణం అందుకు కంట్రాక్టర్ల బాధ్యతలు, విధులు మున్నగు విషయాలు పుంఖానుపుంఖంగా దొర్లిపోతున్నయ్ - అయితే ప్రస్తుతం రాజధాని నిర్మాణం - తాత్కాలికంగానే కానీయండి - మరో మారుమూలనిర్మింపబడుతుందనడం, అందుకు అవకాశంకూడా నిర్ణయింపబడడం జరిగినై. ఇప్పుడు తమ కర్తవ్యమేమిటి? అనే ఆలోచనే వారి నింత వివాదానికి గురిచేసింది. సంభాషణలు తీవ్రధోరణిలో సాగిపోతున్నయ్. కొంతసేపటి కొక నిర్ణయానికి రాకుండానే సమావేశం రేపటి ఉదయానికి వాయిదా వేసుకుందా మనుకున్నారు. సాధారణమైన ఏవో విషయాలుమాత్రం చర్చించుకుంటున్నారు. సరిగ్గా పద్మనాభంగారు గేటు తలుపు తీసుకుని లోపల అడుగు పెట్టడం వారు కుర్చీలలోనించి లేవడం వొకేక్షణాన జరిగినై. జడ్జీగారికి స్వాగతం పలకడం, కంట్రాక్టరు సోదరులకు గుడ్ నైట్ అనడం వొకేసారి నిర్వర్తించుకున్నాడు శ్రీనివాసరావుగారు

పద్మనాభంగారిలా తలవనితలంపుగా తన కోసం రావడం ముందుగా కొంత విభ్రాంతి కలిగించకపోలేదు రావుగారికి. అయినా లౌకికవ్యవహారాలలో నిగ్గుదేలిన వ్యక్తి కనక తనలో కలిగిన యీభావం పైకి వ్యక్తం కాకుండానే యిష్టాగోష్టి సంభాషణలోకి దిగాడు. ఒడ్జీగారు, తాను కార్యార్థికనక వచ్చినవిషయం వెల్లడించక తప్పిందికాదు. రావుగారింట్లోనూ పిల్లా మేకా యెవ్వరూ లేకపోవడంవల్ల వారి యేకాంతసంభాషణకెట్టి ఆటంకమూ కలగలేదు. సుగుణభూషణుడు వీరి విషయం పట్టించుకోనట్టే తన గదిలోకూర్చుని యేదో ప్రబంధం సవిమర్శంగా చదువుకొంటున్నాడు; ముఖ్యమైన ఘట్టాలను వ్రాసుకొంటున్నాడు.

ఎలాగైనా నాలుగు రోజులపాటు ఇంటావిడకు దూరంగా ప్రశాంతంగా కాలక్షేపం చెయ్యాలని ఆయనకు ఒక కోరిక పుట్టింది. సాయంత్రానికే తిరిగి వస్తానని ఆవిడతో చెప్పి ప్రయాణం అయినాడు. రైలు కదిలే సమయానికి మెల్లిగా చెప్పాడు.

"ఒక వేళ సాయంత్రానికే కనుక రాలేకపోతే నీకు టెలిగ్రాం ఇస్తాను. ఏం?"

"ఎందుకండి వృథాగా డబ్బు ఖర్చు చెయ్యటం. మీరు వ్రాసి కోటు జేబులో పెట్టుకున్న టెలిగ్రాం ఫారం నేను ఇంటి దగ్గిర ఉండగానే చదివేశాను."

తాను వచ్చిన వ్యవహారం సంగతి బైటపెట్టాడు జడ్జీగారు. ఆఁ.హాఁ!...అన్నాడు శ్రీనివాసరావుగారు. 'అయినా అబ్బాయిని కూడా అడిగి చూడాలి. బి. ఏ. పరీక్ష పూర్తయ్యేవరకూ వాడూ వివాహంమాట తలపెట్టదన్నట్టుగా విన్నానన్నారు. 'నా అభ్యంతర మింతేను, వాడు వొప్పుకుంటే యేక్షణానైనా జరిపించేయ గల' నన్నారు.

"అయితే చదువు పూర్తిఅయాక్క కార్యక్రమం యేవిఁటంటారు? అతణ్ణికూడా యీ వ్యాపారంలోనే..." అంటూ ఆసక్తితో అటు చూశాడు జడ్జీగారు.

"అంతేనండీ, లేకపోతే యీ రోజుల్లో చదువులవల్ల సంపాదించి యేడిసిం దెవరంటారు? కాకపోతే అప్పటి రోజులు గనక అక్షరజ్ఞానంతోనే అన్నీ చక్కబెట్టుకొచ్చాం. ఈనాడు ప్రతివాడికీ యేదో వొక డిగ్రీవుండడం వొక ఫాషను. అయినా వాడికంత ఆయువూ వచ్చినట్టు తోచదు. కొంత ప్రపంచజ్ఞానమన్నా తెలుస్తుంది కదా అని చదివిస్తున్నాను. ఊళ్లో కాలేజీ కదా!" అన్న శ్రీనివాసరావుగారి సంభాషణల ధోరణిలో జడ్జీగారి సందేహాలకు చాలా సమాధానాలు దొరికినై. ఇలా అన్నాడు. "నేనూ అదే అనుకొన్నానులెండి!

## ★ సుశీల ★

ఉద్యోగాలలో వుండే క్లిష్టతను పూర్తిగా అర్థం చేసుకొన్నవాడిని కనక చెబుతున్నాను. ఈ రోజుల్లో వుద్యోగస్థులంటే గౌరవమే పోయింది బొత్తుగా. పెద్దపెద్ద ఉద్యోగాలలోనే తల్ప్రాణం తోకకు వస్తున్నది. ఈ గ్రాడ్యుయేట్లవంక జూసేదెవరు? తెల్లారితే సే యేమూలజూసినా వీళ్ళే అయిపోయినారు. వ్యాపారంలో వున్న స్వతంత్రజీవనం ఉద్యోగాలవల్ల సాధ్యం కాదు సుమండీ! అమ్మాయిని ఇంటర్ వరకూ చదివించినా కేవలం ప్రపంచజ్ఞానం దృష్టితోనే ఈ పరీక్షలు కాగానే మాన్పించేస్తాను. పిల్లలవిషయంలో నాకూ పట్టుదల హెచ్చే! మన స్నేహం క్లబ్బుగోడవలతోనే పరిమితం కాకూడదని నా తలంపు. ఒకరినొకరం అర్థం చేసుకున్నవాళ్లం తాహతుకి తగిన సంబంధం చేస్తే అమ్మాయి సుఖపడుతుందనే యిలా వచ్చాను. మరి మీరు కూడా అందుకు కాదనకుండా వుంటే శుభం అనుకుందాం" అంటూ జడ్జీగారు చాలించారు.

శ్రీనివాసరావుగారు మొదటిమాటనే మరల ఆవృత్తిచేసి అబ్బాయ్ అంగీకారమే నా అంగీకారమన్నారు అందుకుకొంత అవకాశం యివ్వదల్చుకున్న జడ్జీగారు తాత్కాలికంగా సమ్మతించి యింటికి వెళ్లిపోయారు.

## 3

శ్రీనివాసరావుగారికి యిదీ సముచితంగానే తోచింది జడ్జీగారి సంబంధం ఖాయమవాలేగాని తను సమానస్థాయాలో వున్న వొకరితో వియ్యంపొందినవాడౌతాడుగా!

పద్మనాభంగారినాడు పింఛను పుచ్చుకొని వుండవచ్చు. కాని అది యెంతలేదన్నా యింగువకట్టిన గుడ్డ. ప్రస్తుతం తనకి న్యాయశాస్త్ర సంబంధమైన కొన్ని సలహాలు కావాలి! కేవలం తమకున్న స్నేహాన్ని పురస్కరించుకొని అడిగేకంటే, వియ్యం పొందిన తరవాతనే వారితో ఆ విషయమై సంప్రదించడం బాగుంటుందికదూ! అవసరమైతే ఆయనా కొంత భారం పైన వేసుకోగలడు కూడా.

రాజధాని విజయవాడకు రాకపోవడంతో తను వేసుకున్న పథకాలన్నీ తారుమారయినై. పోతే యిప్పుడు మధ్యప్రదేశ్‌లో కొన్ని వ్యవహారాలు పరిష్కారం కావాలి. చాందాలో కొన్ని తావులందు ఫారెస్టు కాంట్రాక్టుకు అవకాశం వున్నదని అది లాభసాటిగానే వుండవచ్చునని మిత్రుడు గంగాధరం వ్రాశాడు అక్కడ తను పలుకుబడి సంపాదించడం నేటి పరిస్థితుల్ని బట్టి ముఖ్యావసరం. కాగా పోగా విశాలాంధ్ర యేనాటికైనా అవతరించవచ్చు. చాందాజిల్లాలో కొంతభాగం ఆంధ్ర ప్రాంతానికి అంటివున్నదనేది ప్రత్యక్ష సత్యం. అక్కడ తనొక ఆంధ్రప్రముఖుడుగా పేరుపొందితే ముందుముందు కోటలో పాగా వేసినట్టేగా!

పుట్టిన భూమిని వదిలిపోలేకనే యింతకాలం యీ విజయవాడలో కొట్టుమిట్టాడుతున్నాడు. అయినా అభివృద్ధి సూచకమైన వాతావరణం సన్నగిలుతున్నట్టున్నది. ప్రతి వ్యవహారానికీ వివాదాలు పెరగడం తప్ప తనమట్టుకు తనకు అభ్యుదయం అడుగంటుతున్నట్టే వున్నది.

తను ఇండియన్ యూనియన్ పౌరుడుగా యీ దేశంలో యే ప్రాంతానికైనా వెళ్ళగల హక్కు కలిగివున్నాడు. దానికి తగిన తాహతులేదని చేతులు ముడుచుకూర్చోవడంలో అర్థంలేదు. ఎక్కడైనా జీవనవిధానం నిర్ణయించుకోగల హక్కు భారత రాజ్యాంగం తనకు ప్రసాదిస్తోంది. ఈరోజుల్లో యిక్కడి బస్సుల వ్యవహారం కూడా అంతంతమాత్రంగానే వున్నది. వీటిని అమ్మివేసి అక్కడే సర్వీసు మొదలు పెట్టవచ్చు.


ఈ సంవత్సరం దాటితే సుగుణ భూషణుడు చేతికి ఆసరాగా వుంటాడుగా!


### ఒక వాచీ వాటర్‌ప్రూఫ్‌దై ఎందుకు ఉండాలి?

మొదటి చూపులో వాటర్‌ప్రూఫ్ వాచీకి ఏ మామూలు వాచీకన్న ఒకే ఒక అనుకూలము ఎక్కువ కనపడుతుంది — మీరు దానిని చేతికి ఉంచుకొనే యీదవచ్చును అనేదే.

కాని విషయము ఇంతమాత్రమే కాదు. శాశ్వతముగ వాటర్‌ప్రూఫ్ అయిన రోలెక్స్ ఆయిస్టర్ — ఇది ప్రపంచములో మొట్టమొదటి వాటర్‌ప్రూఫ్ వాచీ ఆగుటయేకాక యింకా మొదటిదిగానే యున్నది — నీళ్ల లోనికి పోవుట ఆపుట మాత్రమేకాక యింకా ఎక్కువే చేస్తుంది.

దుమ్ము, మలినము, ధూళి మరియు చెమటవంటి వాచీ సరియైన నడకకు ప్రతిబంధకమైన వస్తువులనుకూడ లోనికి ప్రవేశించకుండా అడ్డును. జెనీవా గడియార నిపుణుల హస్తకౌశల్యముతో తయారై సీలుచేయబడిన ఆయిస్టర్ కేసు, గడియారపు యంత్రమును ప్రతి రోజు 432000 సార్లు (ఎక్కువ కాకుండా తక్కువ కాకుండా) టిక్కు టిక్కు అనేటట్టు తప్పులేకుండా నడచుటలో సహకరించును.



మా వద్దనున్న అన్ని రకముల రోలెక్స్ ఆయిస్టర్ వాచీలను చూడండి. రోలెక్స్ ఆయిస్టర్ డేట్ సహా. ఈ వాచీ డయలు మీద చిన్న, చక్కని కిటికిలో తనంతట తానే స్పష్టముగ తారీఖు చూపును. మీకు రావడానికి వీలు లేకపోతే మేము ఉచితమైన క్యాటలాగు పంపుతాము.

రోలెక్స్

దక్షిణ ఇండియాలో ఏకైక డిస్ట్రిబ్యూటరు:
మెస్సర్స్ పి. ఆర్ అండ్ సన్స్ లిమిటెడ్,
మౌంట్ రోడ్, మద్రాసు

R 737

# ★ సుశీల ★

అయినా వాడు వట్టి వెంకి వెధవ. అసలు ఇంటర్‌తోనే చదువు చాలించి తనకు చేదోడుగా వుండమంటే వినేవాడు కాడు. బి. ఏ. లు యమ్. ఏ. లు ప్యాసై వీళ్లు అఘోరించేదేమిటి? ధనమూల మిదం జగత్, చేతిలో రూపాయివుంటే పాదిగి పిల్లలు పెట్టించాలిగాని, ఎంత డబ్బు తగలబోస్తే మటుకు యీ కాలేజీలు ఉద్ధరిస్తయ్యా?

జడ్జీగారు చెప్పినట్టు ఈ రోజుల్లో ఉన్నతోద్యోగాలలోనే తలప్రాణం తోకకు వస్తున్నది. అందులోనూ మనవాడు యమ్. ఏ. ప్యాసై యే లెక్చరరో అయితే యేమిటి గౌరవం? అసలీ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటువాళ్లకి అధికారం కుస్న. దానితోపాటు పలుకుబడీ, మర్యాదా కూడా కున్నా. వెధవది టోపాగుమాస్తాకున్న విలువైనా వుండదు. కంట్రాక్టరు శ్రీనివాసరావు ఏకైకపుత్రుడు లెక్చరరు అనిపించుకొంటే తన కెంత తలవంపులు? వెధవలు ఇలాటి వాళ్లా తండ్రిని మించిన 'కొడుకులు' అయేది? పుటకతోనే తనకు సంక్రమించిన యీ వ్యాపారదృష్టి వాడికెందుకు అలవడి వుండకూడదూ? పుస్తకాల పురుగై కూర్చుంటే కాళ్లదగ్గిరకు వచ్చి పడుతుందా లక్ష్మి? ఇంతకూ వాడిసంగతి యేటూ తేల్చుకోనిదే జడ్జీగారికి మాటయివ్వ కూడదు.

ఇంతచేసినా చివరకు వాడు మాట దక్కించుతాడో, లేదో? నెలరోజుల కిందట గుంటూరు సంబంధం విషయమై చెప్పినప్పుడు ససేమిరా అని మొరా యించాడు. - తిరపతిరావుగారు ఆ పట్టణంలో పలుకుబడిగల వ్యక్తి. వీడు వట్టి దురదృష్టవంతుడు కాకపోతే దానికి నీళ్లొదులుకుంటాడా? ఆయన కూతురు పెళ్లి కూడా యీపాటికి అయిపోయివుంటుంది. చెడిపోయేవాళ్ళకి చెయి అందించి పైకి తెచ్చేవాళ్లెవరు? ఇలా ఆలోచనల త్రాడు అల్లుకుంటూ వుండగానే శ్రీనివాసరావు గారికి కునుకు పట్టింది—

## 4

సుగుణభూషణుడికి తెల్లవారుఝాముననే మూడుగంటలకే మేల్కొని రాత్రి తాను ఆలోచించుకున్న అంశాలను వొక రూపానికి తెచ్చుకొనడం అలవాటు. ఆ సమయంలో అతనికి యెక్కువ ప్రశాంతత గోచరిస్తూ వుంటుంది. ప్రపంచమంతా నిదరోతున్న నీరవంలో కొత్తవూహాలు ఉదయించడం అతడికి అదొక హర్షనీయమైన జీవిత సత్యం.

అప్పుడు తను సమాలోచిస్తున్నది లౌకిక ప్రపంచానికి బొత్తిగా సంబంధంలేని విషయం; అది సాహిత్యోపస్కారకం మాత్రమే. సాహిత్యంలో సమాసానికి గల స్థానమెట్టిది! అనేది అతడి విచారణీయాంశం. వచ్చేవారంలో జరగబోవు చర్చా సంఘంలో దీనిపైనే మాట్లాడాలని యెంతో సామగ్రి సమకూర్చుకుంటున్నాడు. అందుకు తగిన ప్రబంధాలను తదితర గ్రంథాలను తిరగవేసుకొంటున్నాడు.

కొద్దిదినాల క్రిందటనే తమ కాలేజీలో వొక సభ యేర్పాటయినప్పుడు వారివలన కొన్ని మాటలు విని వున్నాడు. ఆనాటి నించీ ఆతడికీ ఆలోచన తట్టింది. అది యెంతవరకు సత్యమో సమాలోచించి వొక నిర్ణయానికి రావాలని పట్టుదల.

కవి, తాను చెప్పదల్చుకొన్నదానికి ఒక విధమైన గాంభీర్యము, శిల్పచమత్కృతి ఆపాదింపబడాలనే ఔత్సుక్యంతోనే యిట్టి సమాసప్రయోగానికి పూనుకుంటాడని ఆనాడు అతడు విన్నమాట. అందుకే అల్లసాని పెద్దన చిత్రించిన ప్రవరుడు "అంబరచుంబిశిరస్సరఝ్ఝరీ పటల ముహుర్ముహుర్లుఠద భంగ తరంగ మృదంగ నిస్వనస్ఫుట నటనానురూప పరిఫుల్లకలాపకలాపిజాల"మైన శీతశైలమును గాంచడం జరిగిందా?

సురకన్య మేనక, గాధేయుడి "నేత్రమార్గ పరిథీకృత మోహన మోహనాంగ రేఖాయతి మానగోపన వికంపిత ముగ్ధతరాంగుళీ గ్రహీతాయత సిక్తచేల కలితాంచిత కాంచి పదాభిరామయై" కన్నుల బడడంలోని ఉత్తేజకత పాఠకుడికి అనుభవయోగ్యమా, లేక ఆస్వాదనయోగ్యమా అనే సంగతి తేల్చి చెప్పవేయ్యాలనుకుంటూ, మరికొన్ని పద్యపాదాలనుకూడా గుర్తువుంచుకుంటూ వొక రూపానికి తేచ్చుకోలేక సతమత మౌతున్నాడు—

అతనికీసాహిత్యాభిరుచి పెంపొందించిన వాడు అనంతుడు. వాడు ఇంటర్‌లో చేరిన దగ్గర్నుంచీ యిలాటి గ్రంథాల దొంతర్లు చేత బట్టుకొని పొద్దస్తమానమూ వేధించుకు తినడం, ఏ కృష్ణవొడ్డుకో సాయంత్రం షికారు వెళ్లినప్పుడు ఎదట వొక దుకాణం పెట్టినట్టు అన్నీ పరుచుకూర్చోవడం పరిపాటయిపోయింది. తనువద్దన్నా చెవిలో జోరీగలా యెంతసేపటికీ వదిలేవాడు కాదు. వినక తప్పేదీకాదు. క్రమంగా భ్రమరకీటన్యాయమనేది తనయెడల నూటికి నూరుపాళ్ళు సార్థకమయింది. ఆ పిచ్చి తనను వేధిస్తున్నదిప్పుడు. అదే బి. ఏ. లో మూడవపార్టు తెలుగు తీసుకునేదాకా పాకింది. ఆంధ్రరాష్ట్రం అవతరించాక మరింత బలపడింది.

అనంతానికీ తనకూ యెవరో కొందరు కవులు ఆదర్శంగా కూడా నిల్చారు. అనంతుడితోపాటు తనూ కావాలనే మానసికంగా మారిపోయాడు. ప్రస్తుతపు తన మనస్తత్వమే వేరు; ఊహాలే వేరు. దానితోపాటు తను ఊహించుకుంటున్న ప్రపంచస్వరూపమే వేరైపోయింది. ఇప్పుడాయన యెన్ని చదివితేమాత్రం యాంత్రికమైన భావాలతో యేకం కావడం యెలా సంభవం? ఒకొక్క యిటుకరాతికే సిమెంటురాచి పేర్చి, వొక వంతెననో, లేదా వొక రాదారి బంగాళానో నిర్మించి అదే చూపులకు సుందరమైన కట్టడమనుకొని మురిసిపొమ్మంటాడాయన. అది కేవలం తన బాహ్యదృష్టికి యింపులు కురిపించవచ్చుగాని మనసు వూహించుకునే తీరే వేరైనప్పుడు అచేతన పదార్థం సచేతనాన్ని వెక్కిరించగలదా? నిర్మించేవాడి హృదయంలో గల యాంత్రికశక్తి యేదో అందులో మిళితమై జీవనరహస్యాన్ని అపహాస్యం ప్యాలు చేస్తున్నట్టు తోస్తుంది తనకి. తానూ వొక భవనం కట్టుకుంటాడు. కాని అది నీరసమైన కాల్చిన యిటుకముక్కలతో కాదు; నవరసభావం దాల్చిన కమనీయ పదజాలంతో మాత్రమే. సచేతన హృదయం, వూహించి, భావించి నిర్మించింది కనక


58 సం॥ లుగా లోకప్రఖ్యాతిజెందిన

**మదనమంజరి మాత్రలు**

ఈ మాత్రలు స్వప్నదోషము, శీఘ్రపతనము ధాతుక్షీణమువలన పుటురోగములను తొలగించి శుద్ధ వీర్యమును పుట్టించి, ధాతువును గట్టిపరచును అజీర్ణమును పారదోలి, జీర్ణశక్తిని వృద్ధిపరచును శరీరమునందు ఉత్సాహమునిచ్చును

40 మాత్రలు వెల రు. 1-4-0 లు

**మదనమంజరి ఫార్మసీ**

184, చైనాబజారు రోడు మద్రాసు-1.


బెజవాడ-శ్రీనివాస మెడికల్ స్టోర్సు-పార్కురోడ్

రాజమండ్రి-ఈశ్వరదాస్ & కో. మెయిన్ రోడ్

నెల్లూరు:- ఆర్యన్ ఫార్మసీ-ట్రంకురోడ్

ఇతర కేంద్రాలకు ఏజెంట్లు కావాలి





అందులో అనుక్షణం చైతన్యరసం పుట్టి పడుతూ వుంటుంది. ఆతురత్వం ఆవేశించి, అదే పద్యాని కళ్యాణతోరణమై ఉజ్వల భావదీప్తితో వెలుగొందింప చేస్తుంది.— ఇలాటి భావనలో తలమునకలై వుండగా తలుపుతట్టిన చప్పుడయి తలెత్తి చూశాడు. గడియారం నాలుగున్నర కొట్టింది. తండ్రి పాదాలు తనవైపుకే నడుస్తున్నట్లున్నయ్. కుర్చీలో కొంచెం వొదిగివట్టుండగా సర్దుకుని డ్రాయరుమీద తెరచిపడివున్న కొన్ని పుస్తకాలు మడిచి దొంతరగా అమర్చుకున్నాడు. ఎదురుగుండావున్న కుర్చీలో కూర్చుంటూనే "... యెంతసేపయిందిరా లేచి?" అనడిగాడు తండ్రి శ్రీనివాసరావుగారు.

"ఇంతకుమునుపే" అని తలయెత్తకుండానే ముక్తసరిగా సమాధానం చెప్పాడు సుగుణభూషణుడు.

"అయితే నీ కెప్పుడూ యీ పుస్తకాల గొడవేనా, నే చెప్పేది వినడం యేమైనా వుందా?" అన్నాడు తండ్రి.

"అదేవిటి నాన్నా? మీరు చెప్పింది యెప్పుడు వినలేదు, నాకు సరిపడినంత వరకూ వింటూనే వున్నానుగా" అన్నాడు కొడుకు.

"అక్కడే వొస్తోంది తంటా. నాకు సరిపడింది నీకు సరిపడదు, నీకు వొంటబట్టింది నాకు మనసుకెక్కదు. ఎన్నాళ్లని యీ ముసుగులో గుద్దులాట? ఏదో వొకటి తేల్చెయ్యాలిగాని" అని కొంచెం గద్దించి అడిగాడు తండ్రి.

"తేల్చేసేందుకు ఇందులో యేముంది నాన్నా, మీ రడిగేది వొకటేగా, అది మీ వ్యాపారంలో నన్నుకూడా పాల్గొనమంటారు. నా మనస్తత్వాని కది సరిపడదంటాను. నన్ను వృద్ధిలోకి తేవాలనే ఆకాంక్షే మీకువుంటే మరో మార్గం చూపడకూడదా? దీని కింత రాద్ధాంతమెందుకు చెప్పండి!" అంటూ వ్రాసుకుంటున్న కలం జేబులో పెట్టుకుంటూ ఆయనవంక ప్రశ్నార్థకంగా చూశాడు కొడుకు.

"అది [illegible] కాదురా అబ్బాయీ! నేను నమ్మినమార్గ[illegible]యదో నీకు చెబుతున్నాను. నాలుగు డబ్బులు సంపాదించి మనిషిలా బ్రతకడం నేర్చుకోమంటున్నాను. ఈ రోజులో అర్థంలేని వ్యక్తి వ్యర్థుడే" అన్నమాట నాకు తెలుసు. నీ కొయితాలూ పుస్తకాలూ యేనాటికీ కూడు పెట్టలేవు. ఎర్రని యేగానీ దొరక్క యెంతమంది యెన్ని బాధలు పడుతున్నారు? భగవంతుడు ఏదో యిచ్చాడు, దానిని చూపెట్టుకుని ముందు ముందు బ్రతికే మార్గమేదో ఆలోచించాలా, పుస్తకాలకు పురుగై యీగదిలో కుళ్లి చావాలంటావా? నీ మూలాన నేను వేసుకున్న ప్లానులన్నీ బూడిదపాలై పోతున్నందుకు, చేతికి ఆసరాగావుంటే యెన్ని పనులు చక్కబెట్టుకు రావచ్చు? నీ మూలాన నలుగురిలో తలెత్తుకు తిరగటానికే చస్తున్నాను. గంగాధరం చూడు, వాడు చాందాలో వుంటే కొడు కిక్కడ యెన్ని కాంట్రాక్టులు నిభాయించుకు వస్తున్నాడు?" కొంచెం తీవ్రధోరణిలోనే చెప్పుకుపోతున్నాడు తండ్రి; మాటకు అడ్డువచ్చాడు కొడుకు.

"చాలునాన్నా, మీరు చెప్పేది అర్థం చేసుకోలేనంతటి అజ్ఞానుణ్ణికాదు. డబ్బు సంపాదించే విషయంలో మీ మార్గం వేరు, నా తరహా అంతకంటే భిన్నమైనది. ఎంత చాతకానివాడైనా బ్రతక్క చావడు. జీవితం వెళ్ళమార్చుకోడానికి కావలసిన ఉద్యోగం చేసుకోగలననే ధీమా నాకూ ఉంది"—కొడుకుని యింకా మాటాడనీయడం మానుషం డబ్బతీసేట్టు తోచింది తండ్రికి ఇలా అన్నాడు—"ఏమిటి నీ ప్రయోజకత్వం? ఒక పెద్దమనిషి చేతికింద గంజి తాగడమే ఉద్యోగమా? మనిషై పుట్టినందుకు స్వతంత్రంగా బ్రతకాలి నలుగురిచేతా 'వీడు స్వతంత్రుడురా' అనిపించుకోవాలి. ఉద్యోగాలుచేసి యీ గొత్తితోకలతో కూడబెట్టేదేవిటోయ్? నేను సైపంచతో బెజవాడ వచ్చినరోజునే నౌకరిల్లో చేరిన వారంతా యీనాటికీ మింగ మెతుకులేక గుక్కు మిటకరిస్తున్నారు. ఆ గులామీవాళ్ళల్లోనే చేరాలనా నువ్వుకూడా?..." అంటూ కచ్చిగా కొడుకువంక జూశాడు. అతను తాపీగా యిలా చెప్పుకుపోతున్నాడు.

"నేనూ మీకో సంగతే చెప్పాలనుకుంటున్నాను. ఉద్యోగంచేసిన ప్రతివాడూ గులామైతే దేశం యేమయ్యేటట్టు? ఎవరికింద పనిచేసినా అతడూ దేశంలో వొక పౌరుడేగా! కష్టపడి గంజి తాగినవాడే భాగ్యవంతుడని నా భావం. చెయ్యాలనుకుని చేతినిండుగా పని దొరక్క యేడ్చే వాళ్ళెందరు? మీమట్టుకు మీకు స్వయం కృషివల్లనే పైకివచ్చాననే ధీమా వుండడం సహజమే. కాని అదంతా యధార్థము, న్యాయము అని నేను నమ్మలేను. కష్టార్జితం అనేదానికి అర్థమేమిటో మీకు చెప్ప సాహసించలేను. కాని ఇది కేవలం ధర్మదేవత గృహమే అంటే యెలా నమ్మగలను చెప్పండి! ఈ యినప దూలాలు, ఈ కిటికీలు, ఈ దర్వాజాలు, ఇవన్నీ కష్టార్జితం అనేదానికి అర్థాలే అంటారా? ఈ యినుముకి బదులు ఏ వంతెనలో, మరే బంగాళాలో గోగుచువ్వలూ గులకరాళ్ళూ చేర్చబడలేదంటారు? ఈనాడు ఈ విజయవాడలో మిమ్మల్నిగురించి నే నెన్ని మాటలు వింటున్నాను? నోరెత్తక తలవాల్చుకు వచ్చేస్తున్నాను. ఏమీ తెలియని అజ్ఞాని అయినా లోకం దృష్టిలో తన విలువ యెంతటిదో గ్రహించగలడుగదా!"

కొడుకు ఎత్తిపొడుపుతో తండ్రికి కోపం పెరిగింది. అది యిలా విరుచుకు పడ్డది "ఛీ నోరుముయ్! ఇంటిగుట్టు లంకకి చేటన్నారు. ఎవరో గిట్టని వెధవలు చెప్పుకునే గాలికబుర్లా నీకు ప్రమాణాలు? ఒకడు బాగుపడుతుంటే యింకొకడు ఏడవడం అది లోకంలో సహజం. ఏడ్చేవాళ్ళమాటలు పట్టుకుని నువ్వు నాదగ్గిర అఘోరించడమా?


## అతిమూత్రవ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రములో అధికముగా చక్కెరపోవుట అతిమూత్రవ్యాధిఅంటారు.(Diabetes) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధిఅంటే, దీని పాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్సులిన్ ఇన్జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్జెక్షన్ల గుణము వున్నంతకాలము మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి, తరచుగా చక్కెరతో మూత్రము బయలు వెడలటము. దురద మొదలైనవి ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స, దీన్ని వాడటంవల్ల వెనకు వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రములో చక్కెర తగ్గించి అత్యాధికమూత్రము గూడ నివారిస్తుంది. మూడు రోజుల తరువాత మీకు బాగా తేలిక యిస్తుంది. దీనికి పత్యం లేదు ఇన్జెక్షన్ల అవసరం లేదు. ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు 6-12-0 లు

ప్యాకింగు పోస్టేజి ఉచితము

వీనస్ రిసెర్చి లేబరేటరీ,

పోస్టుబాక్సు నం. 587, కలకత్తా (A P.W)

# ★ సుశీల ★

శ్రీనివాసరావు కొడుకింత చవట వెధవయ్యాడని అందరూ నవ్వుతున్నార్రా!" పళ్ళు బిగించి కోపంతో గుడ్లురిమి చూశాడు తండ్రి. కొడుకు మామూలు వైఖరిలోనే యిలా చెప్పుకు పోతున్నాడు—

"ఆ సంగతే మీకు చెప్పాలనుకుంటున్నాను నాన్నా! శ్రీనివాసరావుగారి కొడుకు అప్రయోజకుడనిపించుకోవడం పొరబాటని నాకూ తెలుసు. కాని, పుటకతోనే సహజంగా సంక్రమించిన కొన్ని సంస్కారాలను మాత్రం వాడు వదలలేకపోతున్నాడు. పెరిగిన వాతావరణం యెలాంటిదైనా పీడినరాల్లో ప్రవహించేది రామస్వామిగారి రక్తమనే సత్యాన్ని మీరు కాదనగలరా? దానినిబట్టే జీవితవిధానం కూడా నిర్ధారణ అవుతున్నది"—వెర్రిగా అతని మొహంలోకి చూసి "ఛీ నోరుముయ్! ఏమంటున్నావ్?" అన్నాడుతండ్రి, కొడుకు చెప్పుకుపోతూనే వున్నాడు. "యథార్థమే అంటున్నాను. మీ రిన్నాళ్ళనించీ కప్పెట్టిన రహస్యాన్ని నేనీనాటికి తెల్సుకోగల్గాను. నేను రామస్వామిగారి కన్నబిడ్డనని, నా తల్లిదండ్రులు చిన్నప్పుడే చచ్చిపోతే మీరు నన్ను సంతానాపేక్షతో తీసుకువచ్చారనేది యథార్థం కాదంటారా. అయినా ఫరవాలేదు, నేనీ జన్మకు మిమ్మల్నే 'నాన్నా' అని పిలవడం నేర్చుకొన్నాను. మరొకరు ఆ స్థానాన్ని ఆక్రమించలేరు. రక్తస్పర్శ వేరైనప్పుడు స్వభావాలు, ఆలోచనలు కూడా విరుద్ధంగా వుంటయ్యనేది యథార్థం కాదంటారా? తెలుగుభూమిలో వొక కవిగా, కథకుడుగా గణ్యతపొందిన రామస్వామిగారి కొడుకు ఈనాడు కాంట్రాక్టు అఘోరిస్తున్నాడంటే ఆయన ఆత్మకు శాంతి వుంటుందా? అందుకే మీరు చెప్పేది నా చెవి కెక్కకపోవడం. కాని నాన్నా ఇది తప్ప మరేదైనా చెప్పండి! వీడు సానుభూతితో విచారించుతాడు"—

"అవును గ్రహించాను, అంతా అర్థమయింది. ఆ ధీమాతోనే యింతకాలం నాకు చేతి కక్కరకురాకుండా బిగదీసుకూర్చున్నావన్నమాట! ఎవరో గిట్టని వెధవలు పురెక్కించివుంటారు. అయినా అతీ గతీ లేని వెధవని తీసుకొచ్చి అందలమెక్కిస్తే యేమవుతుంది మరి!" అని విదిలించి కొట్టాడు తండ్రి. కొడుకు ఇలా నిభాయించుకున్నాడు—"మీరలా అన్నారని నాకు కోపంలేదు ఈ జన్మకి మీరే నా తండ్రిగా చెల్లిపోతున్నారు. ఈ నూత్నమైన భేదం మనల్ని దూరం చేయలేదనే నా భావన. నేను అభివృద్ధికివచ్చే ప్రతి సలహా మీరు చెప్పినట్లుగా వింటాను. మరి నన్ను జీవితంలో ప్రవేశపెట్టి విద్యాబుద్ధులు చెప్పించి వొక మనిషిగా రూపొందించినవారూ మీరేగా ఆమాత్రం విశ్వాసం నాకు లేదంటారా?"—

ఏదో వొక సమాధానం చెప్పాలని యిలా అన్నాడు తండ్రి "నాపైన కృతజ్ఞత అనేది వుంటే నే చెప్పినట్టు చేసుకుపోవాలి. నే నాలోచించిన ప్రతిదానికీ అడ్డంచెప్పి నాకూ కృతజ్ఞత వున్నదంటే సరిపోయిందిరా! నెలనాడు వచ్చిన గుంటూరు సంబంధాన్ని కాదన్నావ్. సరేపోనీ అనుకున్నాను. రాత్రే జడ్జీగారు పద్మనాభంగారొచ్చి మాట్లాడి వెళ్ళారు. నీ మూలాన యేమీ తేల్చి చెప్పడానికి వీల్లేకపోయింది. ఆలోచించి చెపుతానన్నాను. వారి అమ్మాయి సుశీల మీ కాలేజ్ లోనే ఇంటర్ సీనియర్ లో చదువుతోందట."—తండ్రి మాటకు అడ్డువచ్చి యిలా అన్నాడు కొడుకు "అవును సుశీల ఇంటర్ సీనియర్ లో చదువుతున్న సంగతి నాకు తెలుసు కాని,...".—

"కానీలేదు గీనీలేదు, వొప్పుకుతీరాల్సిందే. వచ్చిన ప్రతిదానికీ యేదో వంక పెట్టడం నా తాహతుకు సరిపడదు. అవతల పెద్దమనిషితో పని, అందరిలాగే ఆయన విషయంలోనూ ప్రవర్తించడానికి వీల్లేదు"—

"అయితే నేను తప్పక వొప్పుకుంటాననే యిప్పుడు చెపుతున్నారన్నమాట! కాని వొకటి చెప్పకుండా వుండలేను. జడ్జీగారు పెద్దకట్నం యిస్తాడనో, లేక పెద్ద హోదావారితో వియ్యం పొందుదామనే కుతూహలం చేతనో మీరింత ఘట్టిగా నన్ను వొత్తిడిచేస్తున్నారు. అవన్నీ యేనాటి మాటలు! నేను వారి అమ్మాయి విషయంలో బొత్తిగా తెలియనివాణ్ణి కాదుగా! తెల్లవారి కాలేజీ గడపలో అడుగుపెడితే ఏదో ఒక జాయిన కళ్ళబడక మానదు. అంతేగాక నేను కొన్ని వినివున్నాను కూడా. సుశీల పట్టి పెంకె మనిషి. క్లాసులోనే యెవ్వర్నీ లెక్కచెయ్యనట్టు విసురుకుంటూ పోతుంది. ఎదటివారికి యెక్కడలేని అహంభావమూ కనబర్చాలని గాలిపడగలా గెంతుకుపోతుంటుంది. ఒకనాడు మా కాలేజీలో వొక సభలో వొకడు మాట్లాడుతుండగా అతగాడితో లేనిపోని వివాదం పెంచుకుని అందరియెదటా వెక్కిరింత పాలయ్యింది. అలాంటి వాతావరణంలో స్వేచ్ఛగా పెరిగిందాయిరి! ఇప్పుడు సౌశీల్యం అలవడాలంటే యెక్కణ్ణించి వొస్తుంది మరి! ఆవిడగారు మేడ మెట్లు యెక్కి దిగుతున్నపుడు ఎందరు ఎన్ని కోణాలలో కెమేరాలు క్లిక్కుమనిపించారో లెక్కలేదు. అలాంటి వ్యక్తి మనయింటికి వచ్చి యెలా ఇవుడుతుంది? అయినా నేను ఈమాత్రమైనా వొప్పుకోలేదనే అక్కసు మీకు వద్దు. ఇది నాకొకపరీక్ష అనుకుంటాను" - కొడుకు మాటలు చాలించడంతోటే తండ్రి యిలా అందుకున్నాడు -

"ఏమైనాసరే జడ్జీగారిసంబంధం ఖాయపర్చుకోవాలనుకుంటున్నాను. చదువుకుంటున్న రోజుల్లో కొంచెం స్వేచ్ఛగా తిరిగినంతమాత్రాన యెల్లకాలమూ అలాగే వుండాలని యెక్కడున్నది?- "

"అదికాదు నాన్నా, వాళ్ళకు మనుషుల విలువ తెలియదు మనుషుల్ని ప్రేమించడం గౌరవించడంకూడా యెరగరు. వాళ్ళు యేది నిజమనుకున్నారో ఆ వూబిలోనే మనల్ని కూడా దింపాలని చూస్తుంటారు. క్రమంగా మనపై వుండాల్సిన గౌరవంకూడా వుండదేమో అని నా భయం. దేశంలో యెందరిని చూడడంలేదు - "

"జాతకం చూస్తానే వున్నాం. ఏది యేమైనాసరే ఇది ఖాయంకాక తప్పదు." అని బలగుద్ది చెప్పేశాడు తండ్రి.

"సరే మీయిష్టం నావిషయం ముందే చెప్తున్నానుగా!" అన్నాడు కొడుకు. ఆమాట వింటూనే అక్కణ్ణించి లేచి వెళ్ళాడు శ్రీనివాసరావుగారు. (ఇంకావుంది)

**వీర్యస్తంభన రసాయనం :** శుక్రనష్టము నాపి మంచి బలం వీర్యవృద్ధి కల్గించును. పెట్టె రూ. 5/-

**గర్భ నిరోధిని:** యిటు మీదట గర్భం రాకుండా ఆపుటకు, లోపలికి సేవించే అతి నమ్మకమైన మందు. రూ. 10/-

**నపుంసక తైలం:** చిన్నదైన అంగ నరములు, తిర్గి యథాప్రకారమై పూర్తి సౌఖ్యమునకు రూ. 10/-

పై వాటికి ఖర్చులు రూ. 1-0-0 లు అగును. కావలసినచో ముందుగాపంపేది.

డాక్టర్ రత్నం సన్స్, మెడికల్ హాల్, మలకపేట బిల్డింగ్స్, హైద్రాబాద్

పెద్దకథ:

# సుశీల

(గత సంచిక తరువాయి)

## 5

సుగుణ భూషణుడు మళ్ళీ కావ్యం విప్పి కలం తీసుకున్నాడు. కాని అనుకున్న దేదీ వ్రాయలేకపోతున్నాడు. అతని మనసు అన్యాక్రాంతమైవున్నది తను ఇప్పుడొక పెద్ద జీవితసమస్య నెదుర్కోన బోతున్నాడు. దానికి పరిష్కారావకాశం యెంతవరకున్నదో ఆలోచించుకోవాలి. తుది నిర్ణయం తనదే అవుతుందా? తండ్రికి చెప్పినమాటలతో తనా స్వాతంత్ర్యం కోల్పోయినాడా?

ఇప్పుడీ కావ్యనాయిక అచ్చంగా సుశీలయై తనకళ్ళయెదటనే నిలబడింది. అదుగో ఆమెకళ్ళల్లో యెంతటి కారుణ్యమో... అదంతా తన జీవితంపై ఆమెకుగల విహ్వలభావంవల్ల నేనా? ఎవ్వరినీ లెక్క జేయనట్టు నల్లతాచులాంటిజడ గుండెలపై కులుకుతూంటే మెడమెట్లమీంచి దిగి వస్తోంది. వాడెవ్వడో బాల్కనీక్రిందుగా క్రోటన్సు ప్రక్క నిలబడి కెమెరా గుండెల కదుముకుని ఒంటికంటి సేనానిలాగా లక్ష్యం చేసుకుంటున్నాడు. వాడు మొట్టమొదటగా అవారా, బుష్‌కోటులో క్లాసులో అడుగు పెట్టినప్పుడు ఆడపిల్లల బెంచీలో పెద్ద కలకలం బయల్దేరిందట. దానికంతకీ సుశీలే నాయకురాలని వాడిభావన. ఆ కసి తీర్చుకోడానికి ఆ మొన్నాటినించే కెమేరాలకిటుకుల్తో సుశీల సౌశీల్యాన్ని కైంకర్యం చెయ్యాలన్నంత అఘాయిత్యానికి వొడి

ఘట్టి కృష్ణమూర్తి

గట్టాడు. అవకాశం అందినప్పుడల్లా వాడిలా వేటాడుతూనే వున్నాడు. అలాటి సుశీలనా తనిప్పుడు నిభాయించుకోవలసింది? ఇంతకీ పెళ్లిగురించిగానీ, తన జీవితంలో భాగం పంచుకొనబోయేతరుణిని గురించిగానీ వొక నిర్ణయానికి రాలేకపోయి వుండడం వట్టి చేతగానితనంగా తోచింది సుగుణ భూషణుడికి.

జీవితంలో యేదో వొకనాడు ఇలాటి సంఘటన ముంచుకురాక తప్పదు. అతను ముందే దానికొకరూపం ఇచ్చుకొనివుంటే, తనతండ్రిలాంటివాళ్లు ఖచ్చితంగా అడిగినప్పుడు నిక్కచ్చిగా బయటపెట్టి వుండేవాడు. తన కలాటినిశ్చయజ్ఞానం లేకపోగా నోరు జారినందుకు పశ్చాత్తాపమే గతి అయ్యేటట్లున్నది. తన తండ్రి తల్చుకుంటే అంతపనీ జరిగే తీరుతుంది.

వ్యాపారదృష్టిగలవారికి ప్రతిదానికీ లాభనష్టాలు బేరీజు వేసుకోవడం అలవాటు. దానిమూలాన యెన్ని నిండుగుండెలు తల్లడిల్లిపోవలసిస్తుందో వారికేం తెలుసు! తనామాట తండ్రికి యెందుకు నచ్చజెప్పలేడు! కాని, తనకు ఆశ్రయమిచ్చి వొకమనిషిగా రూపొందించిన రావుగారు అపాటి విజ్ఞత లేకుండానే వ్యవహరిస్తున్నాడా? ఆయనమాటకు ఆమాత్రం తల వొగ్గక మొండి చరచలేకనే ఆయన కలాంటి అవకాశం యివ్వదల్చుకున్నాడా తను?

పోనీ, వద్దని అమ్మతో చబితే, ఆవిడ చేయగల్గింది బహుతక్కువ. లక్ష్మీబాయమ్మగారు వట్టి పూర్వకాలంమనిషి. నోట్లో నాలుకలేదు. తండ్రిని కాదని తనకు వేరే సంబంధం చేయగల తాహతు ఆవిడకు లేదు. అయినా తను ఆవిడతో చెప్పడం చిన్నతనం అనిపించింది సుగుణ భూషణుడికి. లోకందృష్టిలో, లేక తనతండ్రిగారిదృష్టిలో కాకపోయినా స్వీయదృక్పథంలో తనంతటివాడు తను. అయినప్పుడు వొకళ్ళని ఆశ్రయించాల్సిన అవసరం యేముంది?

సుశీలమాత్రం తనను పెళ్లాడడానికి నూటికి నూరుపాళ్లూ వొడబడి వుంటుందా? ఆమెదృష్టిలో పురుషప్రపంచమంతా అనర్థమైనదే. చేతకాక, గతిలేక తమను పెళ్ళాడుతుంటారన్నంత అహంభావంతో వొక మాగజైనులో ఆమె వ్రాసిన వ్యాసం తనకు మరుపు వస్తుందా? మగవాడెదుట పురుషుడుగా నిలబడగలిగినవాడెవడో... ఎప్పుడూ చదివేవాళ్లని పుస్తకాల పురుగులంటుంది. టెన్నిస్ రాకెట్ తీసుకుని తన వెనకవచ్చేవాడు లోనిస అంటుంది. మరి కావ్యాత్మకు కైంకర్యంచేసే తను ఆమె దృష్టిలో కలిపురుషుడో...కరోటకుడో


కామన్ వెల్తు

అష్యూరెన్సు కంపెని లిమిటెడ్, పూనా.

మా అభ్యుదయమునకు దోహదమొసంగిన ఎల్లరకు యివే

"మా సంక్రాంతి శుభాకాంక్షలు"

కృష్ణాజిల్లాలో జీతము పద్ధతిపై ఇన్‌స్పెక్టరు కావలెను.

ఆంధ్ర బ్రాంచి
తెనాలి.

తురగా పుండరీకాక్షుడు,
బ్రాంచి మేనేజరు.



శివ శివ మూర్తివి గణనాథా !—నీవు
శివుని కుమారుడవు గణనాథా !
ఎన్నికల రోజులయ్యె గణనాథా! మాకు
ఇప్పుడైన కావుమయ్య గణనాథా !
నిన్నునమ్మి దిగినారు గణనాథా !—అంద
రెన్నికల గోతిలోకి గణనాథా !

# 6

ఉదయానే కాఫీ సేవించి వాలు కుర్చీలో మేనువాల్చి అప్పుడేవచ్చిన పత్రిక తిరగవేస్తున్న రావుగారి కొకవార్త హర్షం కలిగించకపోగా అమర్షాన్ని రేకెత్తించింది. అది 'ఆంధ్రా అసెంబ్లీ హైకోర్టును గుంటూరులో స్థాపించడానికే నిశ్చయించిం' దనేది. ఇది వట్టి చవకబారు నిర్ణయం! వస్తే రాజధాని రావాలి, హైకోర్టు ఎక్కడుంటేనేం? ఇంతమాత్రాన వొరిగిందేమిటి? కంట్రాక్టరు అయిన వాడెవ్వడూ యీ నిర్ణయాన్ని హర్షింపలేడు. పోతే కృష్ణా రెగ్యులేటర్ బ్రిడ్జి వొకటి వూగిసలాడుతోంది. కొన్ని అసాధారణ పరిస్థితుల వల్ల, మరికొన్ని ప్రత్యేక కారణాలవల్ల తను అందులో భాగం పంచుకునే అవకాశం శూన్యమైంది. అయినా ప్రయత్నించి చూడాలి.

రాత్రి అసంపూర్తిగా మిగిల్చివున్న సమావేశాన్ని తిరిగి కొనసాగించితేగాని అసలు నిర్ణయమేదో బయటపడదు. అంతవరకూ బొత్తిగా నీరు వదులుకోవడమెందుకు?

జడ్జీగారితో ఆ విషయం తేల్చి చెప్పివెయ్యాలి. మిగతా వ్యవహారాలన్నీ సౌహార్దంతోనే పరిష్కరించుకోవాలి. తనంతటతానుగా కోవాలని వచ్చిన పద్మనాభంగారు ఎందులోనూ తనమాట కాదనడని భావించవచ్చు. ఏమైనా వియ్యం అన్న తరవాత కయ్యానికికూడా నూతన్యంగా అవకాశం వుంచకపోదు. అమాత్రంకూడా పాటుమరించకుండానే వ్యవహారం నడిపించుకు రావడంలోవుంది శ్రీనివాసరావు ప్రజ్ఞ! ఆ తరవాతగానీ జడ్జీగారిని తన అవసరాలకు వాడుకోనే వీలుండదు. ఇంక సుగుణ భూషణం గాడితో సంప్రదించడం సున్న. ఒక్క పుస్తెకట్టడం మినహా మిగతా తతంగమంతా తనచేతిమీదుగా నిర్వహించుకురావలసిందే! ఒకటిమాత్రం వాడితో గట్టిగా హెచ్చరించాలి. తను రామస్వామికొడుకు అనే సంగతి బ్రహ్మకైనా తెలియనీకూడదని, ఒకవేళ నోరుజారి ఆమాట బయటవేస్తే తన ఆస్తిలో చిల్లిగవ్వకూడా దక్కనీవని ఖండితంగా చెప్పివెయ్యాలి. అప్పుడుగానీ దారికి రాడు వాడు. కుక్కిన పేనులా వుంటాడు అంతే. ఇంటో పోయిగాగడుస్తుంటే యెన్ని తీరులుగానైనా వేషాలు వేస్తారు. మరెన్ని శ్రీరంగనీతులైనా వల్లిస్తారు వెధవలు! తల తిరిగి నోట్లోకి వచ్చేలా చేస్తేగాని చెప్పింది విని కుక్కల్లా చేసుకుపోరు. వాడిచేత కంట్రాక్టు పట్టిస్తేనే శ్రీనివాసరావు ప్రజ్ఞ! అదుగో వాళ్ళూ వస్తున్నట్టున్నారు. రాత్రి సంగతే యేదో వొకతీరున తేల్చి వేసుకోవాలి అనుకుంటూ కుర్చీలోనించి లేచారు.

(ఇంకా వుంది)

...ఏమైనా రాబోవు పరీక్ష నెదుర్కోక పెట్టుకుని కాలక్షేపాలు చేశారు [illegible]
[illegible] నిశ్చయంతో నే కలం జేబులో [illegible]

పెద్దకథ: **సుశీల**

(గత సంచిక తరువాయి)

**7**

పద్మనాభంగారు రాత్రి యింటికి వచ్చేసరికే కాలాతీతమైంది. సుశీల పడుకొని నిద్దరోయింది. పొద్దున్న కాఫీఫలహారాలుముగిసినతర్వాత ఆయన గారుతీరుబడిగా కూర్చుని పత్రిక తిరగవేస్తూ వుండగా ప్రక్కనే వచ్చి కూర్చున్న సుశీల, "రాత్రి అక్కడకు వెళ్లివచ్చారా నాన్నా?" అనడిగింది. అంతటితో జడ్జీగారు పత్రిక చదవడం విరమించి సుశీలకు ఉన్న సంగతంతా చెప్పెయ్యాలని సంభాషణ సాగించారు.

"వెళ్లానమ్మా వెళ్లాను, కాని.. "

"అంటే వాళ్లు వొప్పుకోలేదా నాన్నా? నేను మొదటనే చెప్పానుకాదూ, వాళ్లకూ మనకూ పొత్తు కుదరనే కుదరదని."

"అదేంలేదు అతణ్ణి అడిగి తరవాత మాట యిస్తానన్నారు రావుగారు."

"అతనేమన్నాడు మరి? వస్తానన్నానని చెప్పాడా?"

"లేదు, నేను తండ్రితో మాత్రమే మాట్లాడి వచ్చానమ్మా."

"ఇహ్...అతనితోనే మాట్లాడితే అసలు రంగు బయటపడేదిగా నాన్నా, ఎక్కడో బండెడు పుస్తకాలు ముందువేసుక్కూర్చొని వుంటాడు. అతను ఇంట్లోవున్న అలికిడి అన్నా తెలియలేదా మీకు? చెప్పాను కాదూ, కొత్తవాళ్లొస్తే బొత్తిగా దాక్కొని పోతాడని. వట్టి పిరికివాడు. ఎదటబడి మాట్లాడుతున్నా వంచిన తల యెత్తడు. తెలీనివాళ్ళు అదంతా వినయం అనుకుంటూ వుంటారు. అతనికీ మనకీ యెక్కడ కుదురుతుంది నాన్నా?"

"అదేవిటమ్మా అలాగంటావ్? శ్రీనివాసరావుగారు అతనిమీద యెన్ని ఆశలు పెట్టుకున్నాడని! తండ్రిని మించిన కొడుకౌతాడు చూశావో లేదో.. "

ఆఁ...అతని 'యాక్టివిటీస్' అన్నీ కాలేజీలో చూస్తూనే వున్నానుగా! ఏదో మీటింగ్ అవుతుంది, ఏవో పద్యాలు చదివి యేదో గంపెడు చెప్పాలనుకుంటాడు నోరు పెగిలిరాదు పాపం! అందరూ చప్పట్లు కొడతారు, వెర్రిచూపులు చూసి లోపలకు జారుకుంటాడు. గర్ల్సు వున్నారంటే ఆ చాయలకు రావడమే భయం! మేమందరం 'బాడ్మింటను' 'రింగ్ టెన్నిసూ' ఆడుకుంటుంటే అరమైలు దూరంనించి దిక్కుమొహం వేసుకుని చూసుకుంటూ పోతాడు. అతనికి 'లైఫ్ అంటే యేవిటో బొత్తిగా తెలీదు నాన్నా!'

"నువ్వనుకున్నవన్నీ నిజాలు కావమ్మా! అంతమాత్రాన వొకమనిషిని గురించి 'జడ్జిమెంటు' చెప్పెయ్యడం సబబుగాదు. ఈ పద్మనాభం లోకం పోకడ అర్థంచేసుకున్నవాడే గాని అజ్ఞాని కాడని తెలుసా?"

"మరైతే మీరు నన్ను అర్థంచేసుకోలేదా నాన్నా?"

**ఘట్టి కృష్ణమూర్తి**

"చేసుకున్నాను, కాని యెల్లకాలం యిలాగే జీవించాలంటే అది కష్టమైన సంగతి. జీవితమంటే యేవిటో బొత్తుగా అభం శుభం తెలియని అమాయకురాలవు గనక నీదే లోకం, నీదే రాజ్యం అనుకుంటున్నావ్, ఇటుచూడు. రేపు నీ వొక గృహిణివై ఒక యిల్లు చక్కబెట్టుకోవాల్సిన అవసరం యేర్పడినప్పుడు యీ కుప్పిగంతుల బతుకు ఇట్టే మరిచిపోతావ్ తల్లీ! నాన్న చెప్పేమాట నిదానంగా విను!"

"అదేవిటో నాకు భయం వేస్తోంది నాన్నా!"

"ఎవరున్నారిక్కడ! నేనేగా! వెనకాముందూ ఆలోచించుకునే నేను శ్రీనివాసరావుగారి దగ్గరకు వెళ్లాను. సుగుణభూషణరావుని గురించి కాలేజీవారివల్ల చాలా తెలుసుకున్నాను. నువ్వు చెప్పినవి కొన్ని నిజాలు, కొన్నికల్లలూను, అటువంటి గాంభీర్యం గల కుర్రవాడు మన పట్టణంలో మరి దొరకడనే నేనింత తొందరపడుతున్నాను."

"అదేవిటి నాన్నా అలా అంటున్నారు? అతనంటే అందరూ నవ్వుతారు నాన్నా! వట్టి పిచ్చివాడికింద కట్టేస్తూ వుంటారు."

"నవ్వే వాళ్లకు మనుషుల విలువ తెలీదు తల్లీ! ఎక్కడ ఏమాత్రం అవకాశం దొరికినా నవ్వేస్తూవుంటారు. కొంతకు గంపంత చెబుతూవుంటారు. నూటికి నూరుపాళ్లూ మనం నమ్మకూడదమ్మా!"

"నే నన్నీ కళ్లతో చూశాను నాన్నా!"

"అయితే వొక్కమాట అడుగుతాను చెప్పు! నువ్వు వొక్కదానివే చూశావా? అప్పుడు నీతో మరెవరైనా వున్నారా?"

"లేకేం, నా క్లాసుమేట్సు అందరూ వుండగానే, కావాలంటే వాళ్లచేతకూడా చెప్పిస్తాను మీకు."

"అందుకే అలా అడిగాను. వొక్కసారి నాతో వచ్చిచూడు అతనెలా కనబడతాడో! నీ పక్కన వున్నవాళ్లు వొకలాంటి పిల్లలు. వాళ్లతోపాటే నీకూ పిచ్చెక్కించాలని, వాళ్లు నవ్వినతీరుగా నిన్నూ నవ్వించాలని చూస్తుంటారు పిచ్చితల్లీ! ఆపాటి ఆలోచన మీ కెక్కడిదమ్మా?"

"మీరు చెప్పేది నాకేవీ అర్థంకావడం లేదు నాన్నా."

"అర్థమయేటట్లు నే చేస్తాగా, వేళ అవుతోందిగాని కాలేజీకి వెళ్లు! రోజూలాగా కాకుండా యివ్వాళ్ళనించీ కాస్త జాగ్రత్తగా వెళ్ళి వస్తూవుండాలి సుమా!"

"అంటే నా ఫ్రెండ్సు యెవ్వరితో కలియవద్దంటారా నాన్నా?"

"కలియవచ్చు, కాని నే చెప్పినమాటలు మనసులో వుంచుకొని మసులుకోవడం మంచిదంటాను. ఒక్క సుగుణభూషణుడే కాదు. యెవ్వర్ని గురించీ నీ అంతట నువ్వు ఆలోచించకుండా, వొకరు చెప్పినట్టు నమ్మవద్దంటాను. అలా వ్యవహరించడం మనకు మంచిదికాదమ్మా. మరొక్కమాట, నువ్వు సుగుణ భూషణుణ్ణి గురించి మాట్లాడవలసివచ్చినప్పుడు 'అతను, అనేకంటే.' ఆయన, అంటూ వుండడం మంచిది. మనల్ని మనం మన్నించుకోవడం తెలిశాకనే వొకళ్లని గౌరవించడం అంటే యేవిటో అ

ర్థ

మవుతుంది తల్లీ! వయసుకి, తాహతుకి మించిన మాటలు మాట్లాడితే మనుషులు తేలికైపోతారమ్మా! ఎదటివాళ్లని గురించి యింతో తెలిస్తేగాని వొక్కమాట అనకూడదు"

"అదేమిటి నాన్నా, నా యిష్టం వొచ్చిన సంబంధం చేస్తానని మీరే అన్నారుగా మరి యిప్పుడు అతన్ని కాదు ఆయన్ని చేసుకోమని బలవంతం చేస్తారెందుకు?"

"ఇప్పుడైనా నీ యిష్టం లేకుండా చేస్తానా? లోకవ్యవహారాల్లో తల పండిన వాణ్ణి కనక ఉన్న బాగోగులు చెపుతున్నాను. నిజానికి యెవరెలాంటి వారో నీబోటివాళ్లకేం తెలుస్తుంది చెప్పు! నాదగ్గిర నువ్వింకా పసితల్లివే కదా! నీ అంతట నువ్వు చేసుకొనేలా వదిలిపెడితే అది చివరకు బెడిసికొడితే లోకం నన్ను దుయ్యబట్టదూ? ఇవ్వన్నీ కళ్లెట్టుకు చూస్తూవూరుకోగలనా? కని పెంచిన మమకారం అలా యెడిపిస్తూ వుంటుంది. అక్కయ్య నీలాగే మారాం చేసింది. చివరికి నా యిష్టంమీదనే అతగాణ్ణి చేసుకొంది, ఇప్పుడేం లోటు వచ్చింది చెప్పు! నాన్నపైన ఆమాత్రం అభిమానం లేకపోతే యెలా తల్లీ!"

"అయినా ఇప్పుడేమంత తొందరొచ్చింది నాన్నా, నేను కావాలన్నంత చదువూ చెప్పిస్తానన్నారుగా మరి?"

"అన్నానమ్మా, అన్నాను. కాని ఇప్పుడామాట మార్చుకుంటున్నాను. ప్రస్తుతానికి యింటర్‌తోనే ఆపెయ్య దల్చుకున్నాను. ఆపైన అతనికి యిష్టమైతే నిన్ను లండన్ పంపడానికైనా సిద్ధమే."

"వాళ్లెందుకు వొప్పుకుంటారునాన్నా?"

"లేకపోతే మానేద్దాం. ప్రపంచజ్ఞానానికి యీమాత్రం చాలదూ? మనం ఉద్యోగాలు చెయ్యాలా, వూళ్లు ఏలాలా? సరే కాలేజీకి వేళయింది పదమ్మా, నేనూ అలా వూళ్ళోకి వెళ్ళిరావాలి!" అంటూ జడ్జీగారు బైటికి వెళ్లిపోవడంతో సుశీల తిరిగి అక్కడే కూర్చుండిపోయింది—.

## 8

'ఇతరుల్ని గురించి స్వంతంగా ఆలోచించాలి' అంటాడు నాన్న. ఎవ్వరో చెప్పినమాట అంత తొందరగా నమ్మవద్దంటాడు. తనిప్పుడు చేసిందేమిటి? రోజూ కళ్లయెదట కనబడే వ్యక్తిగా అతను. అతన్ని గురించి తాను చేసుకొన్న కొన్ని నిర్ణయాలు యథార్థాలు కావా? అవ్వన్నీ వొకళ్ళు తనకు చెబితే నమ్మినట్టివేనా? నాన్న తనమాట నెగ్గించుకోడానికి యిలా యెత్తు లేసి మాట్లాడుతున్నాడేమో... అయినా, దేశంలో యింతమంది చదువుకున్న యువకులు, నవనాగరిక సంపన్నులు ఉండగా అతనికే తన నిచ్చి వివాహం చెయ్యాలనడంలో ఆయన స్వార్థం యేమీ లేదూ? లేక తన్ను కొంత అదుపులో పెట్టాలనే ఆదుర్దాలోనే యింత తొందరగా యిలాటి సంబంధం వెతుక్కువచ్చాడా?

తను మాత్రం హద్దుమీరి ప్రవర్తించినదెప్పుడు? కాలేజీ కుర్రవాళ్ళంటేనే వట్టి వలుగాకులు! అందులోనూ కొంచెం స్వేచ్ఛగా, చనువుగా వ్యవహరించుకుపోయే తనలాటివాళ్లను చూస్తే మరింత వగలబడిపోతారు. ఉన్నవీ, లేనివీ పది కల్పించి యాగీచెయ్యాలని కాచుకూర్చుంటారు. వాళ్ళు చెప్పేవన్నీ యథార్థాలౌతయ్యా? పంకజం వొంటరిగా బండీలో వెళ్తున్నప్పుడు గవర్నరుపేట సెంటర్లో వొకడు సైకిలుమీద వచ్చి, మల్లెపూల చెండులో చీటీ కట్టి వొళ్ళోకి విసిరి రివ్వున దూసుకుపోలేదూ? నిజానికి అది చేసిన అపరాధమేమిటి? ఒకనాడు క్లాసులో లెక్చరర్ యేదో అడిగినప్పుడు ఒక్కడూ మాట్లాడకపోతే అది సమాధానం చెప్పింది. 'ఆడపిల్లల పాటి స్టడీ అన్నా లేద'ని ఆయనగారు ఆక్షేపించాడు. అందుకు దానిమీద సెక్షనంతా కత్తిగట్టి యిలాటి అవినీతి పనులకు దిగాలా? రచ్చకెక్కించి ఆ మొన్నాటినించీ గోడలు పాడుచెయ్యాలా? అది హద్దుమీరిందని పెద్దలు శిక్షలెయ్యాలా? ఈ కచ్చ మనసులో పెట్టుకొనే తను మాగజైనులో యేదో వ్రాసిందని కొందరు కెమేరాలు పట్టుకుని తన వెనక తిరగాలా? లేనిపోని అహంభావం చూపుతున్నదని చర్చాసంఘాల్లో వాదించుకోవాలా?

ఇలాటిదేదో నాన్న చెవినిబడివుంటుంది. ఇంక అదుపులో పెట్టకపోతే చెయిదాటిపోతుందని ఆయన ఇలాటి సంబంధాన్ని పట్టుకువచ్చివుంటాడు.

అతనికీ తనకీ, తూర్పు పడమర కున్నంత తేడా వున్నది. నిజం కూడా అంతే. పాశ్చాత్య నాగరకత నిలువెల్లా వ్యాపింపజేసుకున్నది తను, పూర్వపు సంస్కారాలలో పడి బూజుపట్టినవాడు అతను. మరి, యిద్దరికీ సన్నిహితత్వం యెలా కుదురుతుంది?

ఇవ్వన్నీ నాన్న విచారించగలడా? ఆయన మనసు అంత సూక్ష్మపరిశీలనకు పోదేమో...ఉన్నవీ లేనివీ విని సమయానికి ఉచితంగా తోచిన తీర్పు చెప్పడం ఆయన వొంతు. ఆయన కడపటిజీవితమంతా అలాగే గడిచింది. ఇప్పటి పిల్లల మనస్తత్వం యెలా అర్థంచేసుకోగలడు? లేకపోతే వొకప్పుడు వొళ్ళో కూర్చోబెట్టుకుని 'నీయిష్టం వచ్చిన సంబంధం చేస్తానమ్మా' అంటూ బుజ్జగించినవాడు ఇప్పుడో మారిపోయి మాటల్లోనే మభ్య పెట్టజూడటం యెందుకు?

ఆయన మనసు మార్చుకుంటే తనూ మార్చుకోవాలా? ఇన్నాళ్లుగా కలలుగంటూ తాను అనుగమించాలనుకుంటున్న స్వేచ్ఛాజీవితపథాన్ని తప్పి ఆయన చూపిన బాటలోనే పయనించి అంతటితో తృప్తిపడి అదే ఉత్తమ లక్ష్యసాధనం అనుకోవాలా? తన చేత రోజూ నిర్లక్ష్యంగా చూడబడే ఒక వ్యక్తినే, జీవితసర్వస్వంగా యెంచి, అంతస్సులో కలిగిన అసంతృప్తి అణచుకుని, వంతలపాలై రవ్వంతైనా చైతన్యంలేని కట్టెలా బ్రతుకు వెళ్లదీయాలా?...అమ్మయ్యో... తనకు రాబోయే యీ దుర్గతి, రసవిహీనమైన యీ బ్రతుకు తల్చుకుంటే గుండె గాయమౌతుంది. జీవిత రథానికి చక్రం తొలగుతుంది. అబ్బ......నాన్న యెంతటి ఘాతుకం తలపెట్టాడు?—తల గట్టిగా పట్టుకుని కనురెప్పలు పైకెత్తి అటు గడియారం వంక చూడబోయింది సుశీల. జడ్జీగారు గుమ్మం యెదురుగా నిలబడివున్నాడు. ఉలిక్కిపడ్డట్టయింది సుశీలకు. మైకంనించి


# బహుమతి రు. 500


(గవర్నమెంటు రిజిస్టర్డు)

తెల్ల వెంట్రుకలను పోగొట్టును

రంగులనుచూచి మోసపోవద్దు. అది తాత్కాలికము మానువాసనగల "మన్ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది 60సం॥ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును. ఇదిగాక మెదడుకు చలవనిచ్చును. "ఉన్మాదము, తలనొప్పి" వగైరా జబ్బుల రానీయదు. "జ్ఞాపక శక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును. కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు. 3-8-0. 3 సీసాలు రు. 9-0-0 సగము నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0. 3 సీసాలు రు. 12/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. 7/-లు 3 సీసాలు రు. 18/- లు. ఇది పనిచేయదని నిరూపించిన రు. 500/-

GENERAL LABORATARIES.
(H. O) P. O Rajdhanwar, (H. Bagh).







కదళీవనం
ఫొటో: కావూరి గోపాలకృష్ణమూర్తి—బాపట్ల.

సమాయించుకుని మొహంలోకి లేని నేవళం తెచ్చుకుంటూ తండ్రితో యేదో మాటాడబోయింది. అంతలో ఆయనే అందుకున్నారు, 'ఇవ్వాళ కాలేజీకి వెళ్లవా అమ్మా!' అని—

## 9

సుగుణ భూషణరావు మామూలుగానే ఆనాడూ కాలేజీకి బయల్దేరాడు. అతనిలో చెప్పదగిన మార్పేమీ పైకి కనబడ్డంలేదు. యథారీతిగానే అతను ఆలోచించుకుంటున్నాడు. కాని, అతని కళ్లు ఈనాడెవరి కోసమో వెతుక్కుంటున్నట్లున్నయ్.

అతని భావుకహృదయం యెందుకనో ఆమె నొకసారి చూడాలని తహతహలాడుతోంది. మనసులోని భావం కొంత మార్పు చెందవలసిన అవసరం వున్నప్పుడు, లేదా-అది అట్టి మార్పుకు అభిముఖమై వున్నప్పుడు - బాహ్యప్రకృతులు యథాతథంగానే భాసిస్తవా లేక వాట్లో యేదైనా వైలక్షణ్యం గోచరించగలదా అని ప్రస్తుతం అతను లోలోపలనే ప్రశ్నించుకుంటున్నాడు. అతని గంభీర హృదయాంతరాళంలో యేమూలనో యిట్టి ఆలోచనాలేశం యిమిడివుండి సూక్ష్మమైన భావపరంపరను పొటమరింపజేస్తున్నది. కేవలం భావసంపదే కాక లౌకిక వ్యవహారజ్ఞానం తదనుగుణమైనదిగా వుండాలనే అతని దృఢనిశ్చయం. అందువల్ల కొద్దిసేపటికిందటే తండ్రి తనతో అన్నమాటలను నెమరుకు తెచ్చుకోసాగాడు-'ఆయన కేవలం యాంత్రికంగా యిట్టి నిశ్చయానికి వచ్చివుంటాడా?' అన్న భావం పొడమటంతో చివుక్కున ఆగి తిరిగీ నడక సాగించాడు.

అలా భావించడం ఆయనయెడల ద్రోహం తలపెట్టడమౌతుందా? అన్నదే అతని భయం.

నైతికోన్నతినిగురించి, లౌకిక సమీక్ష వలన దాని స్థాయి తగ్గిపోకుండా వుండవలసిన అవసరంగురించి అతను కొంతగా తెల్సుకున్నాడు. కాని, దాని యథార్థం యెంతవరకు రూఢికాగలదో నిరూపించుకోవలసిన సమయం యిప్పుడు వచ్చినట్లుంది! తనమనస్తత్వం బొత్తిగా తెలియకనే ఆయన ఇలా మాట్లాడివుంటారా! తను మాత్రం ఆయన పెద్దరికాన్ని యేమి నిల్పగలిగాడు? "ఇది ధర్మనిలయం అనే మాట యథార్థమేనా?" అని అంత నిర్మొహమాటంగా గద్దించి ప్రశ్నించడంతో మానుషం దెబ్బతిన్నదేమో ఆయనకు...కాగా తనూ కొంత ఉద్రేకానికి గురిఅయ్యాడన్న మాట! ఇది యథార్థ పరిశీలనకు దూరమైన ఆవేశమా? లేక తాను విశ్వసించిన మార్గాన గమించినప్పుడే సుఖశాంతులు లభింపగలవని, జీవితానికి శాశ్వతమైన వెలుగు చేకూరగలదని, అనుకొనే ఆశయానికి యిందువలన విఘాతం కలుగుతుంది, దానికి ఆయనే ఆలంబనమనే రోషంవల్ల అలా మాటలు మీరడం సంభవించిందా? ఒక దృష్టితో పరిశీలించినప్పుడు ఇదీ తన స్వార్థమే అవుతుంది. ఎవ్వరి స్వార్థం యెవ్వరు వదులుకుంటారు గనక! నోటితో చెప్పకపోయినా తనకీ సంబంధాన్ని ఖాయపర్చాలని పట్టుబట్టడంలో ఆయన స్వార్థంకూడా కొంత యిమిడివున్నదని తనిప్పుడు భావించుకోవడం ద్రోహమౌతుందా?

మొదట్లో మొగ్గ జూపి వదలిపెట్టిన

# ★ సుశీల ★

గుంటూరు సంబంధం కూడా ఉంటేగా! కాకపోతే సాంకేతికములైన యేవో కొన్ని కారణాలవల్ల అది కాకుండాపోయింది. ఒక్క చదువు మినహాయించితే యిదీ దానికి నకలేగా!

ఈమధ్యలో చేసుకొన్న కొన్ని స్వల్పమైన నిర్ణయాలు తనకు కొంత అనుభవాన్ని గడించిపెట్టినా అది వొక రూపానికంటూ రాలేదు. ఇంత తొందరలో యిది యిలా విశ్లీటుగా మించుకువస్తుందని తనుమాత్రం అనుకున్నాడు కనకనా? ఏది యేమైనా యివ్వాళ సుశీల యెలా కనబడుతుందో అన్న ఆతురత యెక్కువైనకొలదీ అడుగులు తొందరగా పడసాగినై. సాధ్యమైనంత వరకూ ఆమె కాలేజీకి వస్తున్నప్పుడే చూడాలి. అదీకాక బండీలో వొక్కక్కతే వొస్తూవుంటుంది కూడా! ఎప్పుడో వొకనాడు కాని మరెవ్వరైనా యెక్కరారు. తను బాల్కనీలోనే వుంటే మెట్లెక్కి పోయేటప్పుడు కళ్ళనిండుగా కనబడుతుంది. అయినా తనక్కడ తారట్లాడుతుంటే 'ఆవారా' లాంటివాళ్ళు కొందరు అనుమానపడి యాగీకి దిగరుగదా!

తనెంత త్వరగా నడిచివస్తున్నా మనసున్నా ఆలోచనల బరువులో అడుగులు తడబడుతూనే వున్నయ్. రోజూ కాలేజి గంటకి అరగంటముందే వచ్చేవాడు. ఈనాడు అరఫర్లాంగు దూరంలో వుండగానే మూడవగంట 'ఖంగ్' మని మోగడంతో రోడ్డుమీది కాలు నేరుగా క్లాసు రూములో పెట్టాడు.

## 10

లోటివారితో తిరిగి కొనసాగించిన చర్చల ఫలితంగా ప్రస్తుతానికి వొక నిర్ణయానికి వచ్చాడు రావుగారు. తాను వేసుకున్న ప్రణాళికలన్నీ యథాతథంగా కొనసాగినంత మాత్రాన బొత్తిగా తిలోదకాలిచ్చుకుని దూరం పడిపోవడం ఉత్తమం కాదని తన సహచరులలో కొందరు గాఢంగా హెచ్చరించడంతోనే పర్యవసానం యిలా అయింది. చింత చచ్చినా పులుపు చావదు, ఎంత పుచ్చినా మిరియపుగింజ కందిగింజకు సాటి రాకపోయిందా?

ప్రస్తుతం అధికారం వెలగబెట్టేవారంతా తన పలుకుబడిని గుర్తించనివారి కోవలోనే చేరివుండవచ్చు. బంధుప్రీతి, జాత్యభిమానం మొదలైన అవగుణాలు వారిని ఆవరించడంవల్ల కంట్రాక్టులు, రూటులు తనదాకా రాకపోవచ్చు, కాని, స్థానికంగా తనకుగల పలుకుబడిని యెవ్వరూ హరించలేరు; దాదాపు ఒక తరంపాటు ఆంధ్రావని సర్వతోముఖాభివృద్ధికి పాటుబడి అందులో తలపండిన తనను కాదని యెవ్వరీ పట్టణంలో అడుగుపెట్టగలరు? ఒకవేళ అధికారం అలా చేసినా, యెన్నాళ్ళక్కడ కాలూని నిలవగలరు?

అయితే గంగాధరం వ్రాసిన వ్యవహారం బొత్తిగా వదులుకోకుండానే యేకకాలంలో రెండూ కొనసాగేటట్లు చూసుకోవడంలో తన చాతుర్యాన్ని ప్రదర్శించితే అందరూ నోరెళ్ళ బెట్టేస్తారు! దీనికి యింటా - బయటా కూడా కొండంత సహాయం కావలసివున్నది. సుగుణభూషణంగాడికి పరీక్షలు కూడా అయిపోతున్నయ్, వాడిని వొప్పించి గోదాలోకి దించాల్సిందే! అదృష్టం లేని వాళ్ళకే యిలాంటి వాళ్లు దాపురిస్తూ వుంటారు. మరొకడైతే యెగిరి గంతువేసి తను చెప్పినట్లు నడిపించుకుపోడూ? ఇంతకీ కడుపున పుట్టినవాడు కాకపోవడంవల్ల కష్టసుఖాలు అర్థంచేసుకు మెసులుకోవడం వాడికి చేతకావడంలేదు. ఎద్దుపుండు కాకికి ముద్దా? తెచ్చిపెడితే తినమరిగిన వాడికి స్వయంకృషిలోవుండే విలువ యేమర్థమవుతుంది? ఇంతవరకూ వాడి చదువుకి యెన్నివేలు తగలబోశాడూ తను? వాడేకనక తనతో కలియకపోతే యిదంతా బూడిదలో పోసిన పన్నీరేగా! ఈ గాడిద బరువంతా తను మోయడం దేనికి? ఎవరికోసం? ఆమాత్రం జ్ఞానం వాడికేదీ?—

మిత్రులు చెప్పిన మరో సలహాకూడా మర్చిపోకూడదు. తన పలుకుబడిని పెంచుకోడానికి - కనీసం ఉన్నది తుడిచిపెట్టుకుపోకుండా వుండడానికి - అవసరాన్ని అవకాశాన్ని బట్టి అన్ని రాజకీయ పార్టీలతోనూ సహకరించినట్టు కనబడాలి. అదీ నిజమే మరి! ఇంతవరకూ తను ఏ పార్టీతోనూ పొత్తుపెట్టుకోనేలేదు. కాని ఈనాడు అధికారంలో వున్న పార్టీ రేపటికి పట్టీకాడుతోంది. వచ్చే పరిణామాలు జాగ్రత్తగా గమనించి ఒకరిని మంచిచేసుకోవడం ఉత్తమమే అవుతుంది. కాకపోతే జడ్జీగారితో వియ్యంపొంది యిలాంటి రాజకీయ కక్షలలో పాల్గొనడం సబబేనా? అన్నది విచారణీయాంశం. అవసరమైతే ఆయనన్నా తనతో పాటు దించుతాడు. ఆయన ప్రభావానికి తను లొంగుతాడనడం కల్ల. నిన్నకాక మొన్న యిక్కడికి వచ్చి స్థిరపడిపోయినవా


## అతిమూత్రవ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రములో అధికముగా చక్కెరపోవుట అతిమూత్రవ్యాధి అంటారు. (Diabetes) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే, దీని పాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్సులిన్ ఇన్‌జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. దాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్‌జెక్షన్ల గుణము వున్నంతకాలము మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి తరచుగా చక్కెరతో మూత్రము బయలు వెడలటము. దురద మొదలైనవి ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటం వల్ల పదను వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రములో చక్కెర తగ్గించి అత్యధికమూత్రము గూడ నివారిస్తుంది. మూడు రోజుల తరువాత మీకు బాగా తేలికయిస్తుంది. దీనికి పథ్యం లేదు. ఇన్‌జెక్షన్ల అవసరం లేదు. ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు

ప్యాకింగు పోస్టేజి ఉచితము

వీనస్ రిసెర్చి లేబరేటరీ,

పోస్టుబాక్సు నం. 587, కలకత్తా (A. P. W)



## కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము: సలహాకు జి. వి. రెడ్డి & కో. (రిజిష్టర్డు)

"భాస్కరాశ్రమము"

గోపాలపురం తూర్పుగోదావరి.



## అబలసుధ

స్త్రీ కుసుమ వ్యాధులు, అకాల [illegible], ఋతుబద్ధము, ఋతుశూల, ఒడలునొప్పులు, తలనొప్పి, గుండెదడ కాళ్లు లాగుట, మనస్థిమితము లేకపోవుట, నిద్రపట్టకుండుట, నడుమునొప్పులు, బలహీనత మలబద్ధము, హిస్టీరియా మొ॥ హరించును.

సీసా రు. 3/- వి పి రు 1/-

ఇండియన్ మెడిసన్ హౌస్


లక్ష్మి టాకీసు రోడ్డు - విజయవాడ-2.)

కాయక. అనాదినించీ అతుక్కుపోయిన వాడు తను. ఎంతలేదన్నా తనలాంటి వ్యాపారస్థులకు, జడ్జీగారిలాంటి వారికీ పెద్ద తేడా వుండనేవుంటుంది. వారు తాత్కాలికంగా అవకాశాన్ని పురస్కరించుకొని కొన్ని తరహాల వ్యక్తులపై మాత్రమే ప్రభావం చూపగల్గుతారు. ఆ కుర్చీలో వున్నంతవరకే వారి విలువ. తరువాత మొహం జూసేవారుండరు. అక్కడికీ మానుమంకోసం పాకులాడుతూ పూర్వపు ప్రాభవాన్ని సంపాదించుకోలేక దించుకుపోయేవారి నెందరిని చూడడంలేదు? తన జాటివారికీ విధమైన దురవస్థ యెన్నటికీ ప్రాప్తించదు. కాలంతోపాటే విలువలు పెంచుకోవచ్చును. ఒకవేళ వాతావరణం అనుకూలంగాక అది అణిగివున్నా మరో దబ్బరు బంతిలా పైకెగురుతుంది. పువ్వుల్లో దారం దూరినట్లు తనలాటివాళ్లు అందరి హృదయాల్లోకీ చొచ్చుకుపోయి వారిని యిస్తే ఆకట్టుకుని అదుపులో పెట్టుకో గలరు.

కొందరు చెప్పినట్లు మితిమీరిన వాంఛలు యెవ్వరికీ పనికిరావనే మాటకు తనూ కట్టుబడే వుంటాడు. కాని చెప్పే మాట సూటిగావుండాలి. చేసుకుపోయేది ఖచ్చితంగా ముక్కుకు సూటిగా సిమ్మెంటు రోడ్డులా వుండాలి.

దేశక్షేమంకోసమే పాటుపడుతున్నామనుకొన్న యెవ్వరుమాత్రం స్వార్థానికి సొంతం తిలోదకాలిచ్చుకొన్నారు? తన్ను మాలిన ధర్మం యెక్కడైనావుందా? దేశానికి కానీ విలువైన పని చేసిపెట్టామంటే కాస్తైనా ప్రతిఫలం ముట్టవద్దూ? ఆ లక్ష్యంతోనే తను ఇన్నాళ్లూ పాటుబడ్డాడు; లక్షణంగా వ్యవహారం నడిపించుకువచ్చాడు. ఈ వ్యూహాల్లో ఏవొక్కటి లక్ష్యంగా పెట్టుకుని పనిచేసినా సుగుణభూషణుడు బాగు పడిపోను. కాని వాడు ఏదీ పట్టించుకో పండా బొత్తుగా పరాయివాడుగానే వుక్కపు తొలిగి వూరుకోవడంలో తాను అల్లుడా మనుకొంటున్న ప్లానుల తంతువులు చిక్కుపడిపోయే ప్రమాదం పొంచివుంటోంది. దానికోసం తనిప్పుడు వెనుకకు నడుస్తాడా? అలా యెన్నటికీ జరగదు. శ్రీనివాసరావు రథం అప్రతిహతంగా సాగిపోవలసినదే! అదృష్టంలేక యెవరైనా అడ్డువస్తే వెధవలు నలిగి వూరుకుంటారు. తరువాతి వ్యవహారమంతా జడ్జీగారితో ఆలోచించాలి; అని గుండె దిటవుచేసుకుని ఉజ్వల భవిష్యత్ప్రాంగణంలోకి అడుగుపెట్టాలనే దృఢనిశ్చయంతో కుర్చీలోనించి చివాల్న లేచాడు రావుగారు. అప్పుడే కాలేజినించి వస్తున్న సుగుణభూషణుడు గదిగుమ్మంలో అడుగుపెట్టాడు——

(ఇంకా వుంది)

వేళలయందును తీవ్రంగా పనిచేస్తుంది

ఇందుకు కారణం

1. అనాసిన్ శాస్త్రీకంగా తయారింప బడినది. ఇందులో నాలుగు ఔషధములు కలసియున్నవి. అవి క్వినైన్, కఫీన్, ఫినాసిటిన్, మరియు అసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్.
2. అనాసిన్ వైద్యశాస్త్రరీత్యా లేదా సమ్మేళన శక్తిచేతనో నరాలకేంద్రములలో పనిచేసి మిమ్ములను బాధనుండి త్వరితంగ విడుదలచేయును.
3. అనాసిన్ డాక్టరు యిచ్చిన మందువలె పనిచేయును!
4. అనాసిన్ త్వరితంగాను, నిరపాయంగాను, ఖండితంగాను, బాధనుండి, తలనొప్పి, జలుబు, జ్వరం, దంతపు నొప్పులు కండరములనొప్పి, వాయువు నొప్పులు మొదలుగు బాధలనుండి తప్పించును.




8 మాత్రలుగల పాకెటులందును మరియు 32 మాత్రలుగల అవహరింపలేని దబ్బాలందును దొరకును.

ఎల్లప్పుడును
అనాసిన్
బిళ్లలే
కావలేననికోరండి

# పెద్దకథ: సుశీల

(గత సంచిక తరువాయి)

## 11

శ్రీనివాసరావుగారింత ఖచ్చితంగా చెప్తారనేది సుగుణభూషణుడికి యేనాటినించో అనుభవమే. తనిప్పుడు తేల్చుకోవలసినది తండ్రికీ తనకూ మధ్యవున్న అభిప్రాయాల పరిష్కారం మాత్రమే కాదు. ఆ స్థాయిని అధిగమించి యెప్పుడో బయటపడ్డాడు.

తనలో రేకెత్తిన భావుకతాతిశయాన్ని ఆధారంగా గొని యెదటివ్యక్తి మనస్తత్వం యెలాంటిదో వ్యాఖ్యానించుకోవాలి. ఇందులో ఆవేశాలు, కావేషాలు అసలు పనికిరావు. హృదయం చీల్చుకువచ్చిన యీ నిర్ణయంద్వారానే తననుగురించి తల్లకిందులుగా అనుకొనేవారికి తిరుగులేని సమాధానం చెప్పగలడు. తనింతవరకూ కర్తవ్యతాజ్ఞానం కొరవడినట్లే పరిపరివిధాల వూహించుకోసాగాడు. కేవలం అది తన బలహీనత మాత్రమే కాదు; భావాల బరువుతో కొంత ఉక్కిరిబిక్కిరి అవుతూ వుండడం హృదయంగల ప్రతివాడికీ సహజమే అయినా, వాటి ఒత్తిడినించి తప్పుకుని సాఫీగా అయిన నిర్ణయాలు చేసుకోవడంలోనే తన ప్రజ్ఞ యిమిడివున్నదేమో...తను చేసుకొన్న నిర్ణయం తిరుగులేనిది కావాలి, పొరపొచ్చాలు అవకాశంగా తీసుకుని వొకరిచేత ఆక్షేపింపబడదగినదిగా వుండకూడదు. జీవితాంతం దానికి కట్టుబడి వుండదగినదిగా రూపొందాలి.

దీనిమూలాన అసలు జీవితం అంటే యేమిటో చవిచూడగలుగుతాడు తను. ఇన్నాళ్లూ తన అనుభవానికిరాని యేదో వొక అవ్యక్త అవస్థాంతరంలోకి అడుగుపెట్టబోతున్నాడు. అది నూటికినూరుపాళ్లూ సుఖమయమే అని యిప్పుడు నిర్ణయించుకోవడం అవ్యక్తం అనిపించుకుంటుంది.

ఇంతవరకూ తను చేసినవన్నీ యెడాపెడా విమర్శించుకుంటూనే వచ్చాడు. దానికి నిలవని కొన్నిటిని నిర్దాక్షిణ్యంగా వదిలించుకున్నాడు. అందులో తండ్రి పట్టుబట్టిన కాంట్రాక్టు వ్యాపారం ముఖ్యమైంది. తను వదిలించుకున్నా అది తనను వదిలేటట్లు లేదు! అయినా తన సర్వస్వం పణంగా పెట్టి ప్రయత్నించి చూడాలి. పాడిబర్రె లాంటి వ్యాపారం వదులుకోవడమా అంటాడు తండ్రి. తనను చీవాట్లు పెడుతున్నాడు. అయినా అందులో తనకు అభిరుచి యేర్పడకపోవడం యెందుకని? ఏమో.. అదంతా యీ క్షణాన వ్యాఖ్యానించుకోవాలంటే సాధ్యమయ్యేది కాదు. మరి బొత్తిగా మనసు అతుక్కోకపోవడానికి కారణం? అందుకు తను అప్పటికీ యిప్పటికీ చెప్పుకుంటున్నది వొక్కటే - అది, తన మనస్తత్వం శ్రీనివాసరావుగారితో యెన్నడూ కలియదు, అనేది. దానికి ప్రబలకారణం, రామస్వామిగారి కొడుకు తను కావడమే. అమాటే ఆయనకు ఖచ్చితంగా అదను దొరికినప్పుడు చెప్పివేశాడు.

పుట్టి కృష్ణమూర్తి

వ్యాపారమంటే యెందుకనో...దాని యెడల తనకు మొదట్నించీ అదే దృక్పథం... ఎదటివారిలో వున్న బలహీనతనే బలంగా చిత్రించి ఒక నూతన మానవీయతను పెంపొందించడమే తన లక్ష్యం. అందుకు ఆలంబనంగా వున్న ఏ విధానాన్నైనా తను అవలంబించగలడు. కాని, తండ్రి చెప్పిన మార్గం దానికి పూర్తిగా భిన్నమైనది. స్వార్థంకోసం మానవత్వాన్నే మరుగు పర్చి తమ ప్రయోజనాలు సాధించుకోజూసే అవకాశం వారికి అడుగడుగునా దొరుకుతూనే వుంటుంది. కాకపోతే దీని వెనక ఏ కొంచెమో 'పరోపకార పారీణత' అనేది దాగివుందంటారు. ఆమాత్రం సద్భావలేశాన్ని తను గుర్తించగలడు. కాని, ఉప్పునీటి సముద్రంలో పవిత్ర గంగాతోయం కలిసినంత మాత్రాన వొరిగిందేమిటి?

చేసినపనికి ప్రతిఫలం పొందాలని తనూ వొప్పుకుంటాడు. కాని తన తండ్రిలాంటి వారు అవలంబించిన మనస్తత్వం వంటిది జాతిని అడుగునించీ బాగుచేయలేదు; కాగా దానినుండి దూరంగా వుండాలనుకుంటున్న వాళ్లనుకూడా కొరివిదయ్యంలా బెదిరించి దారి తప్పించగల ప్రమాదం వున్నది. మరి, ఇదే జాతిని పునరుజ్జీవింప జేస్తుందంటారు, వీరే సంఘానికి మూలస్తంభాలని నమ్మమంటారు. జరిగే వాస్తవాన్ని కళ్ళతో జూస్తున్న తను వీరిని, వీరి ఉత్సాహపూరిత వ్యాపారాలను యెలా అభినందించగలడు?

ఇదంతా శ్రీనివాసరావుగారికి నెమరుకు రాకపోతే మరోకమారు నచ్చబల్కి తను చేయదల్చుకున్నది చేసి తీరుతాడు. తను కంట్రాక్టు వ్యాపారం సాగించడానికీ, జడ్జీగారి అమ్మాయితో వివాహం జరగడానికీ యెలాటి సంబంధమూ లేదు. ఒకవేళ తండ్రి అలాటి భ్రమలో చిక్కుకొనివుంటే యీ పొగమంచు వీడిపోవడానికి అరుణోదయం వెంటనే కావాలి!

జడ్జీగారికీ యీ వుద్దేశ్యం వుండడానికి వీల్లేదు. ఒకవేళ ఆయనా తన తండ్రిగారి కోవలోనే జేరిపోతేనో...అదీ సంభవమే. తనదాకా వచ్చేసరికి అలాటివారిలో అంతవరకూ లేని ఐక్యతకూడా పొటమరించే ప్రమాదం వున్నది. అసలు వారి పద్ధతే అంత. అయినా తనకు ఫరవాలేదు. ప్రస్తుతం తను వీరిద్దరితోనూ సంప్రదించి సలహాలు పొందవలసిన పనిలేదు. తనకున్న అవసరమల్లా వొకే వొక వ్యక్తితో—ఆమె సుశీల—సుశీల తనదైనప్పుడు ఎవ్వరూ యేమీ అవసాహసించలేరు. తనకు తానూ అంతే. అయినా తనలాగే సుశీలకూడా అనుకుంటుందనుకోవడానికి సాక్ష్యం యేముంది? నిన్నటివరకూ ఆమె తనదనే అభిప్రాయమే లేదు. ఆమెకూ అంతేనేమో...కాని లేనిపోని ఆశలు కల్పించి ఆవేశాలను రేకెత్తించి, రెండు అమాయికపు హృదయాల్లో చిచ్చు రగిల్చారు.

వారు నిజంగా మనుష్యుల్ని కూడా యంత్రాలలాగే జమకట్టి వ్యవహరించుకుపోతూ వుంటారు. పూర్వాపరాలు విచారించకుండానే లేనిపోని సంబంధాలు అంటగట్టుతూవుంటారు. ఆమె భార్య కాబోతు

# ★ సుశీల ★

స్మదనీ, అతడు భర్త కాగలడనీ యిద్దరి హృదయాలలో శోక భావం నాటుకుపోయి నప్పుడు దానిని పూడబెరకడం యెవ్వరి తరం? ఏకారణంచేతనైనా దానికి విఘాతం కల్గినప్పుడు ఆ హృదయా లెంతగా ఘోషిల్లి పోగలవో వారికేం తెలుస్తుంది? ప్రాణాలతో చెలగాటకు ఇంతకంటే మరేం కావాలి?

ఏపాటి చదువూ, సంస్కారం వున్నవాళ్ళైనా తనలాగే అనుకుంటారు. ఏక్షణానైనా జరిగిన భావపరివర్తనాన్ని గ్రహించుకుని జీవితంపై దానికిగల ప్రభావాన్ని యథాతథంగా వ్యాఖ్యానించుకుంటారు. దీనిని ఆధారంగా చేసుకుని విమర్శించి చూసుకుంటే తనకు ఏనాడూ లేని భావపరివర్తనం యీనాటి ఉదయానే సంభవించింది. ఆవెల్లువలోనే పడి సుశీల తన కన్నుల కెలా కనబడుతుంది? అన్న ఆవేశంతో కాలేజీకి కొట్టుకొనిపోయాడు. కాని అనుకున్నది తారుమారవడంతో మెదడుకి గబ్బ తగిలినట్లైంది—అయినా తను నిరుత్సాహపడడు. అలాంటి అవసరంకూడా లేదేమో..

సుశీల కాలేజీకి రాకపోవడంతో తను నిర్మించుకుందా మనుకున్న ఆశాసౌధానికి అడుగునే అంతరాయం కలిగింది. ఆమెకోసమైన నిరీక్షణలోనే కళ్లు కాయలు కాయించుకున్నాడు. కాని ఫలితం దక్కలేదు. బహుశా తనంతటి ఆదుర్దా గాని, ఆవేశం గాని ఆమెకు లేదేమో...తను నిర్హేతుకంగా యింతటి ఆవేశానికి గురిఅయి లేనిపోని ఆశలు కల్పించుకుని విచారించడం పొరపాటయిందేమో...వాటన్నిటికీ ప్రతివిధానం తలపెట్టడమే, యీనాడు సుశీల రాకపోవడంలోని అంతర్యమై వుంటుందా?

అయినా తన భావవల్లిక యింతదూరం అలుముకున్నదని, దానికంతకీ తనే ఆధారమని పాపం, అమాయికురాలు సుశీల కేమి యెరుక? సహజంగా సంక్రమించిన యేవో కొన్ని సంస్కారాల బలంవల్ల కొంచెం గర్వంగా, అహంభావంగా కనపడాలని పాటుబడిందే కాని, జీవితంలో యేనాడైనా అంతలోతుగా విచారించి యెరుగున్నదా? మరి రాకపోవడంలోని ఆంతర్యం? పరోక్షంలో వుండి యెవ్వరిద్వారానైనా, తనను, తన ఉత్సాహకర ప్రవర్తనలను పరీక్షించాలని అయివుంటుందా? ఆమాట అనుకోవడానికి ఆస్కారమే లేదు. తాను కనక కొంత తొందరగానే అంతటి భావావేశానికి గురిఅయ్యాడు కానీ, సుశీలలో వెనువెంటనే అంతటి భావ పరివర్తనం కలిగివుంటుందా? ఆమె అంతటి సాహసానికి తలపడుతుందంటే ఆమె నైజాన్ని గుర్తించిన తను నూటికి నూరుపాళ్లూ విశ్వసించలేడు.—


బలమైన సంఘటనగానీ, తగుపాటి ఆధారంగాని లేకుండా మనుషుల్లో మార్పులు వస్తయ్యా? కాకపోతే వొకటి నిజమై వుండవచ్చు, ఫలాని కుర్రవాడు తన కూతురికి భర్త కాబోతున్నాడని, అతణ్ణి మామూలుగానే కాలేజీలో చూస్తే అతనిపై వుండవలసిన గౌరవభావం వుండదని, ఏవో కొన్ని లాంఛనాలు జరిగాక, అనుకున్నది నిజమయ్యాక పంపుదామని జడ్జీగారే సుశీలను మాన్పించి వుంటారనేది. కాని దీనికేం బలమైనకారణం కానరావడంలేదు. తను ఏలాటి భావంలో తలమునకలై యీనాడు పరుగెత్తుకు వెళ్లాడో అలాటిది లేశంగానైనా సుశీలకు కలుగుతుందని లోకానుభవంలో తలపండిన జడ్జీగారికే స్ఫురించదని యెలా అనుకోడవం? నోరుచేసుకుని సుశీలను కటువుగా అటకాయించి వుంటారా? మరెందుకు రాకపోవాలి? ఎందుకో రాలేదు. అడగడానికి తనెవరు? ఆమె విషయంలో తనకేమిటీ అధికారం? ఏ ఆసరా జూసుకుని యిలా ప్రశ్నించుకుంటున్నాడు? తనకెందుకింత కచ్చ? అవును, తను భావుకుడుగాని అధికారి కాడు. మనసు ఎంతో విశాలమైతే గాని భావన కుదరదు, అధికారి అయినవాడు మనసా, వాచా, కర్మణా ముడుచుకుపోతూ వుంటాడు.—

అయినా జడ్జీగారు సుశీలకిదంతా చెప్పి వుంటారని దాఖలా యేమిటి? అలా యెన్నటికీ జరిగి వుండదు. మొదట చెప్పివుండకపోవచ్చు. కాని, తన తండ్రితో మాటలాడి వెళ్ళిన తరవాతనైనా చెప్పకుండా వుంటాడా? అంతటి ఆత్మవంచన చేసుకోవాల్సిన అవసరం ఆయనకేం వొచ్చింది? భావాలు ఉద్దేశ్యాలు వేరుగా వున్నా, తనకొకడితో - అందులో కాలేజీలో కళ్ళబడుతూవుండే వొకడితో సంబంధం ఖాయం చెయ్యబోతున్నారు పెద్దలు - అనే సంగతి చూచాయగానైనా సుశీలకు తెలియకుండా వుంటుందా? తాను తలపెట్టినదానికి ఆమాత్రం ఆస్కారం వుంటే చాలు. యిష్టాయిష్టాల సంగతి తరవాత తేల్చుకోవచ్చు, ముందుగా తన మనసులో రేగుతున్నదంతా బైట పెట్టడానికి అవకాశం దొరుకుతుందిగదా! ఈ కల్లోలాన్నంతా ఆమె యెదట ప్రవహింపజేస్తే ఆ హృదయం కరుణావిలమై కరిగిపోతుందా? లేక కరకురాయివలె మొరటుగా ఢీకొంటుందా? అదేదో త్వరలోనే తెల్సుకుంటాడు తను. ఇందులో అసహజమైనదేమున్నది?

ముక్కు - మొగం తెలియని వొకడు తనతో మాట్లాడవచ్చాడని, అందుకు లోకం తనను విమర్శించుతుందని, నిర్దాక్షిణ్యంగా తన అభ్యర్థనను కాలదన్నుతుందా? లేక ఆడపిల్లల విషయంలో కొంత సాహసించినందుకు నైచ్యానికి వొడిగట్టాడని తనను విమర్శించుతుందా లోకం? - విమర్శ యెప్పుడూ తప్పదు అందుకు భయపడి మనసుల్లోవున్న మర్మం దాచుకునేకంటే ఖులాసాగా మాట్లాడుకుని వాస్తవం గ్రహించి మసులుకోవడమే మంచిదని తనమట్టుకు తాను అనుకుంటాడు. అవసరమైనవాళ్లకు నచ్చజెవుతాడు కూడాను. సుశీలకూ ఆమాటే చెప్పదల్చుకున్నాడు. ఆమె అన్యమనస్కురాలైతే తానేమీ చెప్ప సాహసించడు. తన ఆశలన్నీ ఆమెపైనే నిక్షేపించుకొన్నట్లు తనకు తనే సాక్షి. అవి వొకరూపానికి రాకుండానే సాఫల్య వైఫల్యాలనుగురించి యోచించుకోవాలి. అందుకే ఇంత త్వరలో - ఈనాడే - తను సుశీలను చూడబోతున్నాడు - ఎదలో తీయని భావాలు మెదులుతూవుండగా కూనిరాగంతో కుర్చీలోనించి లేచి తువ్వాలు బుజాన వేసుకుని కొళాయిదగ్గిరకు నడిచాడు సుగుణభూషణుడు.

## 12

ఆనాడు తను కాలేజీకి వెళ్లకపోవడం వల్లా, స్నేహితురాండ్రెవరూ తనతో కలి


కొత్తగా ప్రవేశపెట్టబడినవి
అందము, పటిష్టముగల ఉక్కు కుర్చీలు సరసమైన
ధరలలో కొనుటకు మమ్ము సంప్రదించండి.
వివరములకు నేడే వ్రాయండి:
లల్లూరాం అండ్ కో,
వెలగలేటివారి వీధి, : : విజయవాడ - 1.
"కొత్త షోరూమ్ - మారుతి సినిమా కెదురుగా."


యకపోవడంవల్లా ఏమీ తోచక, మనసులో మోసులెత్తిన ఏవో కొన్ని భావాలు బరువెక్కి [illegible] కృంగదీస్తున్నట్లున్నయ్ సుశీలకు. నిజానికి తనుమాత్రం నాన్నతో తాహతుకు మించి మాట్లాడిం దేమిటి? ఇది వరకు [illegible] భావా లేమీటో ఆయనకు విచ్చ జెప్ప[illegible]నికని సంభాషణలో కొంత తీవ్రంగా పోయినమాట వాస్తవమే. దానికి ఆయనగారెంత గుండెలకు గంటు పెట్టుకున్నట్టు దెబ్బతిన్నవాడిలా అయిపోవడ మెందుకు? ఆయన జీవితంలో తననుగురించి యింతకంటే చేయగల్గిందేమీ లేదంటాడు నాన్న. నిజంకూడా అంతేనా? తను ఎలా విశ్వసించగలదు?

మొదట్నించీ ఆమాత్రం చదువు, సంస్కారం కలది కావడంవల్లనే యెవ్వరేది చెప్పినా అంతతొందరగా మనసుకు పట్టించుకోలేక పోతున్న దేమో...యుక్తాయుక్త వివేకం లేని వారైతేనే సుఖంగా బ్రతగ్గలరేమో... తనకు తగుపాటి చదువు, స్వతంత్రం ఇచ్చి యిలా తయారు చేసినవాడు కూడా నాన్నేగా! తనిచ్చిన స్వతంత్రానికి జీవితంలో వొక్కమారైనా అవసరం వుండబోతుందని ఆయన అనుకోనివుంటే తనయెడల యింత మొరటుగా వ్యవహరించివుండేవాడు కాదేమో...తనలో యిలాటి భావస్వాతంత్ర్యాన్ని రెచ్చగొట్టి చివరికి టప్పున దీపం ఆర్పేసినట్టు అరచేతిదెబ్బ కొట్టినందువలన అది సరాసరి మెదడుకే తగులుతుందని ఆయనకు మాత్రం ఆకళింపుకు రాదా? పైగా కని పెంచిన మమకారం అలా యేడిపిస్తూ వుంటుందని, దానివల్లనే తనకీ సంబంధం ఖాయం చేయబూనుకున్నానని ఆయన చెప్పే మాటలు కేవలం పెదవులకు పంచదార రాచుకొన్నప్పటివేనా? ఆయన జీవితానుభవం, ఉద్యోగపు హోదా, పెద్దలతో పరిచయం యివ్వన్నీ తనపై దాడిచేయడానికి మాత్రమే ఉపయోగించినై! జీవకారుణ్యం అనేది యేమాత్రం ఆయన గుండెల్లో గూడుకట్టుకొని వున్నా, యీ సంబంధం విషయంలో యింత కఠినంగా వ్యవహరించుకుపోయేవాడు కాదేమో...

తనను మొదట్నించీ అభం శుభం తెలియని అమాయకపుపందగానే పెంచివుంటే యీ విపత్తు ఇప్పుడు అడ్డంవచ్చేదికాదు. ఈ పుస్తకాలన్నీ ఆయనే కొనియిచ్చాడు. ఇవి చదివి ప్రపంచం అర్థం చేసుకోవాలనో, లేక రాతికిందిరావిమొక్కలా యెదుగూ పొదుగూ లేక పడివుండాలనో మరి! ఈ వాఙ్మనియం బులుబులూ, యీ మధ్యనేగా కొని తెచ్చాడు. వీటిపై తన జీవిత రాగోదయాన్ని గానం చేసుకోవాలో, లేక తుది సంధ్యలో నిలబడి చరమగీతం ఆలపించుకోవాలో మరి అర్థంచేసుకోలేదు తను.

లోకంలో వొకొక్కరి మనస్తత్వం అలాటిది. వారెంత సన్నిహితులైతేనేం, ఏ చేతులతో పెంచి పెద్దజేశారో, చివరికి వాటితోనే బలియివ్వడానికైనా సందేహింపరు. అచ్చంగా యిప్పుడాయన చేసింది అంతే. అమ్మా, తల్లీ అని బుజ్జగించి జోలపాడుతూనే అడకత్తెరలో యిరికించాడు తన మెడను...బ్రతికివుండీ చచ్చినదైపోతున్నది. ఏదోవిధాన తన మెడ వొదిలించుకుంటేనే చాలు అనుకొని వుంటాడు. ఎంతటి పేరు ప్రఖ్యాతులు సంపాదించితేనేం, మరెన్ని మేడలూ మిద్దెలూ కట్టించితేనేం, కన్నబిడ్డపైనే కరుణ, జాలీ అనే వివేకం పోయింతర్వా

దేశం గొడ్డుపోయిందని తనకీ సంబం ఖాయం చేసుకోవాలా? తన అభిరుచికి పడిన యువకు డెక్కడా దొరక దొరకడా? కనీసం అలాటి వొక యింతవరకూ తన దృష్టిలో పెట్టుకో పోవడం పెద్దపొరపాటయింది. అతణ్నిగ చేసుకోనని గట్టిపట్టు పట్టడానికై లేదిపుడు. తనకు భావాలైతే వున్నయ్గా వొక రూపానికి రాలేదేమో...అని అనుమానం. అలాటి దేదో జరిగే వుం యెవ్వరిపైనా తన కెట్టి మమకారమూ గకపోవడానికి కారణమేమిటి? ఇంతకూత వొక్కనాడేనా కూర్చుని తననిగురించి నిజమేమిటో విమర్శించుకో లేకపోయిం



# ★ సుశీల ★

అలాటి తీరుబడే చిక్కలేదేమో...కాక పరభావాలను అనుకరించడం అభినందించడం లోనే కాలం గడిపిందేమో...

నవలల్లో నాటకాల్లో తనెందరెందరో నాయికల్ని గురించి చదివింది. అలాటి స్వాతంత్ర్యమే తనకూ వున్నదని కాసేపు తాదాత్మ్యం పొందినట్లు ఆ తుణాన అభినందించుకుంటూ వుండేది. కాని, ఇప్పుడు తనేం చెయ్యబోతున్నది? ఏం చెయ్యాలి? కర్తవ్యం బోధించేవాళ్లెవ్వరూ లేరు. అన్నీ విచారించుకుని తనే కొన్ని నిర్ణయాలు చేసుకోవచ్చును, కాని ఆమాత్రం అవకాశం యివ్వకుండానే ఒప్పించాలని పట్టుబట్టి కూర్చున్నాడు నాన్న. ఈనాడైతే తనలో బైటపెట్టాడు కానీ యీ హాలాహలం యెన్నాళ్లనించీ అయనకు కంఠగతమై భుగభుగలాడుతున్నదో.

ఒకే పని చేసినందువల్ల వొకరికి జీవంపోసిన ట్లవుతుంది. మరొకరిని నిర్మూలించిన ట్లవుతుంది. అంతేగా మరి! ఆయన సలహాపైనే అక్కయ్యకు వివాహం జరిగింది. ఆయనగారిప్పుడే జిల్లా ఆఫీసర్ కావడానికి సిద్ధమౌతున్నాడు. - అంటే పెద్ద ఉద్యోగాలు చేసి విరివిగా డబ్బు సంపాదించేభర్త కావాలనేది తను ఏర్పరచుకున్న భావాలలో వొకటా? ఏమో...ఏన్నడూ అలా అనుకొని వుండలేదే ... ఒకమారుమాత్రం అక్కయ్య అన్నట్టు గుర్తు, చిననాన్నగారబ్బాయి బి. ఏ. చదువుతున్నాడని తెలిసి, ఈ బి. ఏ. లు, యం. ఏ. లు చదివి ఏవి అఘోరిస్తారు? ఏ నూట్లలలోనో వో వంద రూపాయల మాష్టరీ గిరీకి కుదరడమేగదా అని. అయినా తనామాటను అప్పట్లో మనసుకి పట్టించుకోనూలేదు. ఇతరు లెవ్వరూ తన మొగుడంత ప్రయోజకులు కాలేరని అక్కయ్య అనుకుంటే అనుకోవచ్చు, కాని తనలా ఎందుకు వొప్పుకుంటుంది? మరి తన కెలాంటి భర్త కావాలి? ఈ ప్రశ్న అచ్ఛంగా యిప్పుడే కలిగింది. సమాధానం? ఏమో ... పోనీ నూటికి నూరుపాళ్లూ తన భావాలతో యేకమయ్యే వ్యక్తిని వెతుక్కుంటే? - అదే చెయ్యవలసిన పని. కాని తనకున్న భావాలు ఎలాటివో, ఎంతటి ఘాటైనవో, మరెంతటి వాడి అయినవో వొక్కనాడూ పరీక్షకు పెట్టుకోలేదు. తనకూ కొన్ని భావాలు వున్నయ్యని, అవి ప్రస్తుతపు నాగరకతను అనుబంధించుకునే వున్నయ్యని తన తోటివారికి చాలమందికి కూడా అంతే నని యింతవరకూ తనకు తెలిసిన సత్యం. లేక అందరూ అందర్ని గురించీ అనుకుంటుంటే తనకు తానూ అంతే ననుకున్నదేమో...అంటే శూన్యంలో సౌధాన్ని కట్టుకున్న దన్నమాట! అయితే యెవ్వరో తనను మోసగించారనుకోవడం దేనికి? తన్ను తానే మోసగించుకున్న దౌతోంది. ఆత్మవంచన చేసుకున్న వారి కోవలోనే చేరిపోతున్నది. జీవితంలో యేదో వొక ఘడియలో తప్పటడుగు వేయగలదు గానీ, మొదటికే మోసం తెచ్చుకుంటుందా? తనది అంతటి పరాధీన బుద్ధా? అమ్మ అంటూవుంటుంది, మా చిన్నతల్లికి మాయలూ మర్మాలు బొత్తుగా తెలియవు, వట్టి పిచ్చితల్లి అని. ఆ మాట అక్షరాలా తనయెడల సార్థకమయ్యిం దన్నమాటా? అయితే తనేం పెరిగినట్టు? ముప్పాతిక మువ్వీసం యింకా శైశవం గూడు కట్టుకునే వున్న దన్నమాట! తన వ్యక్తిత్వం యీపాటిదే అయితే నాన్నతో యెందుకు ఎదిరించినట్టు? ఆ సంగతి తెలుసుకునే ఆయనా సుగుణభూషణుని వ్యవహారం చెప్పి వుంటాడు—

సుగుణభూషణుడు! పేరు కేం నిక్షేపంలా వుంది. ఎవ్వరు పుణ్యం కట్టుకున్నారోగాని చాలా ఆలోచించి మథనపడి పెట్టివుంటారు. అవును అతడు బుద్ధిమంతుడు కాదనడానికి తన కేమిటి దాఖలా? తన జీవితము, భావాలనుగురించిన నిశ్చయ జ్ఞానమే లేనపుడు ఎదటివారిని కొలవబోవడం హాస్యాస్పదం కాదూ? తనలోవున్న బలహీనతే నిరాశగా రేకెత్తి అది అర్థంలేని కోపంగా మారి అతనిపై అంత కచ్చ పుట్టిస్తోందేమో...అందుకే అనివుంటాడు నాన్న, 'ఇతరుల్ని గురించి యెంతో తెలుసుకుంటే గాని వొక్కమాటైనా అనకూడదు' అని. అది ఆయన జీవితపు లోతుల్లోనించి తవ్వుకొచ్చినదిగా


ప్రమాద రక్షణకు
ప్రశస్తమైనది
భీమా

ఎప్పుడే ప్రమాదం వచ్చేదీ, ఏ తుణం ఎలా ఉండేదీ తెలియని ఈదినాల్లో
అగ్ని * మోటార్ కార్ * కార్మిక నష్టపరిహారం
నౌక * ఫయడిలిటీ గ్యారంటీ * మొదలైన భీమాలకు
మాతో సంప్రదించండి:
యునైటెడ్ ఇండియా ఫైర్ అండ్
జనరల్ ఇన్సురెన్సు కంపెనీ లిమిటెడ్,
"యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్సు"
ఎస్ప్లనేడ్ - మద్రాసు.
Telephone : 4241. Telegrams · "UNIGEN"
బ్రాంచీలు:
బొంబాయి - కలకత్తా - కొలంబో - సింగపూరు - విజయవాడ -
ఢిల్లీ - పాట్న - లక్నో - బెంగుళూరు - కోయంబత్తూరు.



పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యమునకు బలమునకు
ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్, మదరాసు - 17.

తోస్తుంది. మరి యింతసేపూ ఆయన్ను గురించి తనేమనుకొన్నది, ఎంతటి ద్రోహంగా ఆలోచించుకొన్నది? అదంతా మనసు చేసిన గారడీ గమ్మత్తేమో...

నాన్న పరేంగితం గుర్తింపగలవాడు కావడంవల్లనే సుగుణభూషణుడు ఆయనకంత ఘనమైవాడుగా తోచివుంటాడు. ఆయనే చెప్పినట్టు తనకు తానై స్వతంత్రించి యేనాడు అతన్ని అర్థంచేసుకోవాలని ప్రయత్నించింది? అసలు అలాటి అవసరమే కలగలేదుగా! మరి అతన్ని గుడ్డిగా ద్వేషించడంలోని అర్థం, తన కతడు సరిపోలడనే అంధవిశ్వాసమేఅయివుంటుందా? ముందు కొంత ఔదాశీన్యము, తరవాత ద్వేషభావమూ అతనిపై తనకు కలగడానికి గల ప్రబలకారణం, అతని వేషమా? భాషా! లేక ప్రవర్తనా? లోతుగా ఆలోచిస్తే దేనిలోనూ వెగటు తోపింపజేసేటంతగా అతను వుండడనే అనిపిస్తుంది. అది గ్రహించడం వల్లనే నాన్న యిలా పంతంబట్టి వుంటాడు.


ఇంతకూ అతను నొప్పుకున్నట్టేనా? ఆమాట తనకు చెప్పడేం నాన్న? తనను గురించి అతనెన్నడైనా విచారించి వుంటాడా? అంత అవసరం యేమిటి? అందులోనూ ఆడపిల్లలంటే పరమ అసహ్యంగా వుంటాడని గదా అతన్నిగూర్చి తన నిర్ణయం?

రాత్రి వెళ్లినప్పుడు తండ్రితో మాత్రమే మాట్లాడి వచ్చానన్నాడు నాన్న. వీరిలో వీరుచేసిన నిర్ణయాలపైనే బిడ్డల భవితవ్యం ఆధారపడి వున్నదన్నమాటా? ఒకరి నొకరు సంప్రదించుకునే అవకాశం యెందుకు కల్పించరు? కావలసినదంతా అయినతరువాతనే మొహం యెదట నిలబెట్టి 'మీరిద్దరూ మొగుడూ పెళ్లాలని చెప్పెయ్యాలని వారి వూహాకాబోలు, అయితే చాలా వెనకబడే వున్నారన్నమాట! కాని అలాంటి అవకాశమే దొరికితే తనేం మాట్లాడుతుంది? అతనియెడల తనకున్న భావాలు ఎలావ్యక్తం చేస్తుంది? ఏమో ఆ సమయానికి మన సెలావుటుందో...రాత్రికి నాన్న వొచ్చినప్పుడు కొన్ని విషయాలు ఖచ్చితంగా అడిగెయ్యాలి' అనుకుంటూ అక్కణ్ణించిలేచింది సుశీల. ఒక చేత్తో కిటికీ కమ్మె పట్టుకుని మరొక చేత్తో మొహంమీదికి వచ్చి పడుతున్న ముంగుర్లు సవరించుకుంటూ తదేకంగా కొంతసేపు వీధివేపు చూస్తూ నిలబడింది.

అత డెవరో రోడ్డువెంట నడిచిపోతున్నాడు. తెల్లటి పైజామా, అలాటి జేలాల్చి. గుండీలు కూడా సరీగా పెట్టుకోలేదు. అడుగులు తొందరగానే పడుతున్నయ్. ఎంత తోసినా గిరజాల జుట్టు గాలికి వచ్చి పెంకెపిల్లవాడిలా మొహంమీద పారాడుతోంది. ఎవ్వరో పాపం... బహుశా యేదో విలువైన వస్తువును పోగొట్టుకుని వెతుక్కుంటూబయల్దేరి వుంటాడు—

ఒక్క క్షణంలో తన కళ్ళను తానే నమ్మలేకపోయింది సుశీల. అత డెవ్వరో కాదు, సుగుణభూషణుడే!—ఆఁ!... వీధిమలుపు తిరిగాడు, తన గేటు కెదురుగా వస్తున్నాడు! అతనెందుకు ఇటు వస్తున్నట్టు? ఏమిటీ ధైర్యం? ఏమిటీ సాహసం?? ప్రపంచమంతా అన్నివిధాలా తనమీదికే దాడిచేయ బూనుకున్నట్టున్నది! కలగంటున్నదా తను? కాదు, నిజమే!—

(ఇంకావుంది)


పిల్లలకు వాడవచ్చును...
పెద్దవారికి వాడవచ్చును...
వృద్ధులకు కూడా వాడవచ్చును.
పెర్టుసిన్ అన్ని విధములగు దగ్గులను, తత్సంబంధమగు వ్యాధులను త్వరితముగాను, క్షేమముగాను నివారించును. పెర్టుసిన్ కొనుడు!

infa

అందరు కెమిస్టుల వద్దను లభించును

ఏ టెఫా లిమిటెడ్, షాన్ లీచ్‌టెన్‌స్టైయిన్, స్విస్ కస్టమ్ అండ్ ఎకనామిక్ టెర్రిటరీ వారితో చేసుకున్న ఒడంబడిక ప్రకారము, యిండియాలో **ఇన్‌ఫా లిమిటెడ్**, పోస్టు ఆఫీసు బాక్సు నెం. 1041, బొంబాయి-1 వారిచే తయారయినది.

పెద్దకథః

# సుశీల

(గతసంచిక తరువాయి)

## 13

ఆనాడు క్లబ్బుకి వార్షికోత్సవం కావడంవల్ల విందులూ - వినోదాలు కొంత ఘనంగానే యేర్పాటయినై. సభ్యులంతా యెవ్వరికితగిన హోదాలో వారు చేరుకొంటున్నారు అంతకంటే అతిథుల ఆడంబరాలు మరీయెక్కువగా వున్నయ్. వారిని ఆహ్వానించడానికి ఆదరించడానికి నియుక్తులైనవారి హంగామాలు అంతకంటే ఆకర్షణీయంగా వున్నయ్. వారిలోనే కొందరు బాడ్జీలు ధరించి వలంటీర్లుగా పనిచేస్తున్నారు వీధిగేటుదగ్గిర కార్లూ - కెళ్లూ కుప్పతెప్పలుగా పోగౌతున్నయ్. మైకులపుణ్యమా అంటూ విధీ - విరామంలేని సంగీతంతో మైమరపింపజేస్తూ ఆగంతకుల్ని ఇట్టే ఆకర్షించి పరామర్శించడంలో వాటి పాత్రను అవి నిర్వహించుకొంటున్నయ్. పందిరిక్రింద కోలాహలం మిన్నుముట్టుతోంది కుర్చీలల్లో కిటకిట్లాడే వారందరూ అందరితో మాట్లాడేవాళ్లే మరి, వినేవారెవరో తెలిసికోవాలనుకుంటే తికమకలు పడాల్సిందే! రంగు రంగుల ఉలిపిరికాయితాల వలిపపుముసుగుల్లో ముద్దరాలి మురిపెంతో కులుకుతూ బల్లలమీద బంతులు తీరి కూర్చునై - బర్ఫీ, లడ్డూ, బాదం హల్వా ఇత్యాది ఉపాహార ఖండాలు.

ఇంతవరకూ అందరూ యెవ్వరికోసం నిరీక్షిస్తున్నారో వారు రానేవచ్చారు. ఆనాటి సమావేశానికి అధ్యక్షతవహించాల్సిన ప్రొఫెసర్ హరిహరనాథ శాస్త్రిగారు. ఆనందాతిరేకంతో అందరూ వొక్కసారి ఘొల్లుమన్నప్పటి ఆసముద్రపు ఘోష, అంతవరకూ వొకమూల, మేడకు అటు పెడగా నిమ్మకి నీరెత్తినట్టు నిరామయంగా ఆవేశాలు అణచుకొంటూ సంప్రదింపులు జరుపుకునే యిద్దరి హృదయాలకు తాకింది. ఇంకా యిక్కడేవుంటే బాగుండదనుకొన్నారో యేమో.. చక చకా మెల్లుదిగి పందిట్లోకిచేరి ఫలాహారాల సందట్లో కలిసిపోయారు.

వారియిద్దర్లో వొకరు జడ్జీగారు, మరొకరు శ్రీనివాసరావుగారు. ప్రస్తుతం వారి సంప్రదింపులకు తావలమైనది తమ బిడ్డల వివాహంసంగతి! ఎవరికి వారు ఎదటివారి దగ్గిర్నుంచి సాధ్యమైనంత యెక్కువ సమాచారం రాబట్టాలనే తలంపులోనే సంప్రదింపులకు దిగారు —

"ఆనాడు మీరన్నట్టు అబ్బాయితో మాట్లాడాల్సిన సంగతులన్నీ వొకతీరానికి వొచ్చినట్టేనా? అన్నాడు జడ్జీగారు శ్రీనివాసరావుగారి ఆభిజాత్యానికి అదికొంత దెబ్బకొట్టినట్లయింది. తనంతటి వాడు తను, వాడితో సంప్రదించడం వాడు ఊఁ అనే

ఘట్టి కృష్ణమూర్తి

వరకూ వేచివుండడం తనకెంతనామర్దా. నిజానికిజరిగిందేమిటి?. సుగుణ భూషణుణ్ణి గదమాయించి వొప్పించాడు. ఇప్పుడూ ఆధీమాతోటే సమాధానం చెబుతాడు. ఇలా అన్నాడు. "ఆఁ...అదే వుందిలెండి? నిన్ననేనో మాటవరస కన్నాను. నేను చెప్పడం మావాడు కాదనడమూనా? ఇంకా కుర్రతనం కాడండీ యేదో మారాం చేస్తూవుంటాడు మన పన్లు మనం కానిచ్చుకుపోతే అన్నీ వాటంతటవే సర్దుకుంటాయి. మరి మీసంగతి చెప్పారు కాదు?" అంటూ ప్రశ్నార్థకంగా జడ్జీగారి మొహంలోకి చూశాడు రావుగారు. జడ్జీగారు తుళ్లిపడ్డట్టు, పరధ్యానంలోనించి తమాయించుకుంటునట్టు వెంటనే యిలాఅనేశారు, "నేననేది అదికాదు, మీరతనితో చెబితే" అతను స్వయంగా సంప్రదించుకోవాల్సినవి యేవైనా వున్నయ్యన్నాడా? అని. మనకు సంబంధించినంతవరకు మాట్లాడుకోగలం అనుకోండి! తరవాత..."అంటూవుండగా మాటమధ్యలోనే అందుకుని "మీరింకా యేవోగాలిమేడలు కట్టుకుంటున్నట్లున్నారు. మనకు మనం యెవరియిష్టం ప్రకారం చేసుకున్నాం చెప్పండి! మన సంతానానికీ అంతే. అదీగాక వాడికీనాకూ మధ్య స్వపరభేదం యేమిటి? నామాటవాడిది మాత్రంకాదూ?" అన్నాడు రావుగారు.

"అవుననుకోండీ!" అన్నాడు జడ్జీగారు, పాడిగా పెదవులమీదకు నవ్వు తెచ్చుకుంటూ.

"అండీ యేమిటి! అనుకోకతప్పదు" అని ఖచ్చితంగా తెగవేసి చెప్పేధోరణిలో అన్నాడు రావుగారు. ఆయనగారిమొహం చాలా గంభీరంగా వున్నది. తిరిగి రావుగారే అన్నారు "మీమట్టుకు మీరు ఏం చేసుకువచ్చారో చెప్పండి! మీరు అమ్మాయిని, నేను అబ్బాయిని మనవిఅడుగుతూ కూర్చుంటేయుగాలు గడిచిపోతై అయినా మనకామాత్రం యింగితం లేకుండా వ్యవహరిస్తామా? కుర్రతనం, వాళ్లకేం తెలుస్తుంది?" అంటూ తనలోవున్న నిశ్చయజ్ఞానాన్ని మరొకసారి వెల్లడించిన ఉత్సాహంతో ఉత్తరీయంసర్దుకొని మునిగోళ్లతో జుట్టుగీరుకున్నాడు రావుగారు - తన లౌకిక జ్ఞానాన్ని వ్యవహారదక్షతను పరీక్షించుతున్నాడా, అనిపించింది జడ్జీగారికి. సూటిగా ఇలా అన్నారు "వాళ్లకు పసితనం, మనం వ్యవహారదక్షులం అని నేనూ వొప్పుకుంటాను. కాని మొదణ్ణించీ వాళ్లనలా అట్టే పెట్టలేదుగా, ఇద్దరూ కావలసినంత ప్రపంచజ్ఞానంవున్నవాళ్లు, సాధక బాధకాలు ఆలోచించుకోగలిగినవాళ్లూను. అవునంటారా?"

"అయితే అవుతారు మనకేమిటిలెక్క?"

"కనీసం వాళ్లకు సంబంధించినంతవరకైనా స్వతంత్రంయిస్తే బాగుంటుందేమో అని. మిగతా వ్యవహారానికి సంబంధించిన తర్జన భర్జనలు మనంచూసుకుందాం, పెళ్లిచూపులంటూ వొకటి లాంఛనంగా జరపాల్సినబాధ్యత యేలాగోవున్నదికదా! ఆ అవకాశం యిప్పుడే యేర్పాటుచేస్తే వాళ్లకూ, మనకూకూడా మనస్సుకు ఉప

# ★ సుశీల ★

శాంతిగా వుంటుంది. వాళ్లిద్దరూ భార్యాభర్తలు కాగలరనే భావంవచ్చాక చూసుకున్న దారి వేరుమాడండి ! " అని జడ్జీగారు నిదానించి రావుగారి వంకచూశాడు

"వేరూలేదు, మొదల్లేదు ఇవ్వాళకొత్తాయేం వాళ్లిద్దరూ యెన్నాళ్లనించీ చూసుకొంటున్నారు ? ఇప్పుడీ స్వయంవరం కాకపోతే పోయింగా !" అన్నాడు తన సహజ ధోరణిలో. జడ్జీగారు ఒక్కక్షణం ఆలోచించినట్లుండి తిరిగి ఇలా అందుకున్నారు -


"పోతుందని కాదు - మనమూ కొంత ముందుకు పోయివ్యవహరిస్తేగాని యిది సానుకూలంకాదేమో అని"

"కావడానికేం అవుతూనే వుంటుంది. పోయి పోయి మరీముందుకు పోతే గోతిలో పడిపోవడం ఖాయం. ఇంక ముందూ - వెనకలు చూసుకోకుండా వ్యవహరించుకు పోదామనే నిశ్చయంతోనే వున్నాను నేను. మీరేమో వుండివుండి నసమొదలెట్టారాయిరి ! ఇంకా యెలాచచ్చేది " బాగా విసుక్కుంటున్నట్టు కనబడుతున్నాడు రావుగారు.

"అయితే నేనన్నమాటలో అర్థంలేదంటారా ?" అచ్ఛంగా జడ్జీలాగే అడిగారాయన.

"అర్థాలూ-పెడర్థాలూ తీస్తూ కూర్చుంటే పుణ్యకాలంకాస్తా దాటిపోతుందని మీకు ఏనాడోచెప్పాను. అయినా మీ అంతట మీరొచ్చిఅడిగారుగదా అని ఔనన్నాను వాడితో వాదులాడి వొప్పించి మరీ వచ్చాను. ఇప్పుడేమిటి కాలికివేస్తే వేలికి, వేలికివేస్తే కాలికి మొదలెట్టారు వట్టిలాయరు పేచీలు. నామట్టుకు నాకు సాఫీగా ముక్కుకు సూటిగా నడిపించుకు పోవడమే యిష్టం సుమాండీ ! " — ఏమిటీ హెచ్చరిక, అన్నట్టు కళ్లుపెద్దవిచేసి చూశాడు జడ్జీగారు. ఇలా అన్నాడు.

జః—" నాకూ అంతే. కాకపోతే మనం చేసే వ్యవహారం యేవీ పొరపులు లేకుండా వుండాలన్నదే నాసిద్ధాంతం. మీరామాత్రం అవకాశంయిచ్చి మనసులుకోగలరనే విశ్వాసంతోనే నాకుగా నేను వచ్చి మిమ్మల్ని అడిగాను. అంతమాత్రంలోనే నేనొక డిక్టేటరుగా వ్యవహరించి వాళ్లను రొష్టు పెట్టడం యెంతమాత్రం వొప్పుకోను సుమాండీ ! "




రా —" డిక్టేటరు షిప్పుగాక పెళ్లికూడా ప్రజాస్వామ్యం అతిగించాలంటే యెలా కుదిరేడుస్తుంది ? అసలు మీమనసులో మాటేమిటో వొక్కసారి చెప్పెయ్యరాదూ ? ఊరికే నానబెట్టి చంపకపోతే"

జ — ముందుచెప్పిన దానికంటే యిప్పుడేమీ చెప్పలేను.

రా — దీనినిబట్టి చూస్తే మీకసలు మీఅమ్మాయిని వొప్పింపగల తాహతు లేదని తోస్తుంది. ఏమంటారు ? కోపగించకండి ! మన స్నేహాన్ని పురస్కరించుకొని అంటున్నా.

జ — నాకుకోపమెందుకు లేండి ! ఇచ్చేవాళ్లు పుచ్చుకునేవాళ్లకు లోకువే గదా ! అయినా నేను అమ్మాయికి చెప్పి వొప్పించలేకపోయానని మీరెందుకు అనుకోవాలి. ?

రా.— మరేమనుకోమంటారు ! నిన్నటికీ యివ్వాల్టికీ ధోరణే మార్చేస్తిరి. !

జ — నేనివ్వాళ కొత్తగామార్చిందేమీ లేదు. కాకపోతే చదువుకున్నవాళ్ల అభిరుచులు యెలావుంటయ్యో వాళ్లముఖతః తెలుసుకోవడం మంచిదేమో అని.

రా —వాళ్లమొహాంనించి మనంతెలుసుకునే దేమిటి ? అనుకొన్నదనుకున్నట్లు చేసుకుపోతేనే మన ఫాయాకు తగినట్లు జరుగుతుంది వాళ్లమొహాందగ్గర కొచ్చేసరికి యేరిజిష్టరో చేసుకుంటామంటారు. మనం వొప్పుకుంటామా ? లేకపోతే కట్నాలూ కానుకలూ అక్కర్లేదు. బిస్కత్తుల దండల్తో చేసుకుంటామంటారు. మనమిద్దరం నోళ్లు తెరిచి ఆకాశంలోకి చూడాలి ! అభిరుచులంటే యేమిటో అప్పుడు తెలిసొస్తుందనుకుంటాను మీకు.

జ — కాని, మీరనుకున్నంత వికృతంగా జరుగుతుందని నేను భావించడంలేదు. వచ్చేటప్పుడే అమ్మాయితో మాట్లాడాను. అది వివాహానికి సుముఖంగా లేకపోలేదు.

రా.— మరి మావాడంటే యిష్టంలేదంటుందన్నమాట ! అందుకే నా స్పష్టంగా వొక్కమాటలో చెప్పెయ్యమన్నాను

జ — అదికాదు. అతనంటే యెందుకనో యింకాకొంత సుముఖభావం యేర్పడాల్సి వున్నది.

రా:—దానిపేరేఅది. మొదట యివ్వన్నీ విచారించకుండానే నాతో రాయబారాలకు వచ్చారన్నమాట ! ఆమాత్రం మాట చెల్లించుకోలేని మనిషి యిలాటివి తలపెట్టనే కూడదు. వట్టి పప్పుజారుడు రకం !

జ.— దీనిమూలాన మనం నిరుత్సాహపడి మాటపుట్టింపులకు పోవలసిన అవసరం లేదు అదితప్పక జరిగి తీరుతుంది. అయితే వాళ్లకు పరస్పరం అంగీకారం కుదిరిన మీదటనే అనికూడ నావిశ్వాసం

రా — మన విశ్వాసాలు నెరవేర కలసి వచ్చేసరికి తరాలు దొర్లిపోతై మీదారి మీరు చూసుకోండనే మాటనే డొంకతిరుగుడుగా వల్లిస్తున్నారన్నమాట ! ఇంక ముందు జరగబోయేదానికి నాబాధ్యతఏమీ లేదనిమాత్రం చెబుతున్నాను తరవాత మీయిష్టం !

జ — అంటే మీఅభిప్రాయం ?

రా —ఇందులోఅభిప్రాయాలకేముంది ? జడ్జీగారి అమ్మాయి నిన్ను వట్టిచవటకింద కట్టేస్తూంది ఆవిడగారికి నువ్వు అక్కర్లేదట, కనక మనకీ సంబంధమూ అక్కర్లేదని మావాడికి చెప్పేస్తాను

జ — ఎంతసాహసం ? నేనన్నమాటకే మీరనేదానికీ యెక్కడైనా పొంతనకుదురుతుందా ?

రా — కుదరక పోతే అదినాతప్పా ! అంతా చేతులారా మీరే చేసుకున్నారు అసలీ ఆసపుట్టించిందీ మీరే ఇప్పుడుచేతులారా నిర్మూలించింది మీరే సాహసం యెవ్వరిదో అర్థమౌతూ నేవుందిగా!

జ — రావుగారూ! ఇంతచిన్న విషయానికి మీరిలా తొందరపడతారనుకోలేదండీ! సిద్ధాన్నం విస్తట్లో వడ్డించినప్పుడు చింపుకు లేచిపోవడం

రా —పెద్దమనిషి లక్షణంకాదంటారు అంతేనా ?

జ — నిజంకూడా అంతే మీలాటి పెద్దమనుషుల్తో సంబంధం చెయ్యాలని నేనెంతో వుబలాటపడ్డాను కాని, తానొకటి తలిస్తే దైవమొకటి తలచిందట !

రా — తెలుస్తూనే వుంటుంది మరి ! అన్యాయంగా పిల్లల్నిద్దర్నీ ఉసికొల్పి కట్నం కానుకా లేకుండా చెయ్యాలనేకదూ మీ ఉదారబుద్ధి ?

జ: — రామరామా-ఎంతమాటన్నారు ! నాతల తీసేసినా యింత బాధపడే వాణ్ణి కాదండీ !

రా.—మీరున్యాయమూర్తులు తలలుతీసేయించనూగలరు. అతికించనూగలరు.

జ — ఇన్నాళ్లూ స్నేహంచేసి నన్ను అర్థంచేసుకోలేక పోయినందుకు ఎంతో విచారిస్తున్నాను ఇప్పుడైనా మించిపోయిందేమీ లేదు

రా — లేకపోవడమేమిటి ? అంతా మించి పోయింది తిరిగి మావాణ్ణి యీగోదాలో దింపాలనుకోవడంలేదు. వెళ్లిగానే చెప్పేస్తాను తరవాత నాబాధ్యతలేదు.

"— అంటూవుండగానే పందిట్లో కోలా

నాలం వినబడింది. ఇద్దరూ క్రిందికి దిగి వచ్చేశారు —

## 14

సుగుణభూషణుడు ఇంటికి వస్తూనే అద్దంలో మొహంజూసుకున్నాడు. ఎదలో మెదిలే భావాల బరువులు, కదిలే పిల్లగాలుల ఉల్లాసంతో వదలలేని యేదో సంస్కారాన్ని యోగాగోముఖంలో ప్రతిబింబింపజేస్తాయనే సత్యం ఆక్షణంలో అతడు అనుభూతికి తెచ్చుకున్నాడు. తనను జూసితానే నవ్వుకున్నాడు. సృష్టివైచిత్ర్యానికి ముగ్ధుడై తన ప్రజ్ఞను తానే అభినందించుకున్న బ్రహ్మదేవుని భావవైచిత్రిలోగల పరమార్థం యేమిటో అర్థమయిందతనికి. ఆశించిన ఫలితం అనుకున్న మార్గంలో అందుబాటులోకి వచ్చిందనే తృప్తివల్లనోయేమో... యేదో వొకమధురభావం ఆవేశించి నిలువెల్లావ్యాపించినట్లు హృదయం ఉప్పొంగి ఉత్తుంగతరంగితమైన మహార్ణవంలా అవధి దాటక ఉన్నంతలో ఉబికి ఉత్తేజాన్ని కలిగిస్తున్నది మరొక్కసారి మొహంజూసుకుని అమ్మయ్య . అనుకున్నాడు. గుండీలు విప్పి గుండెల్లో తడుముకుని విశ్రాంతిగా వూపిరిపీల్చుకున్నాడు. ప్రక్కనేవున్న వాలుకుర్చీలో మేనువాల్చి గడచినక్షణాల చల్లని సంచలనాన్ని నెమరుకు తెచ్చుకోసాగాడు.

సుశీల - బాగానేవుందిపేరు అంతకంటే లలితంగా వున్నదంటే బాగుంటుందేమో అయినా, లాలిత్యము, లావణ్యము అనేవి మనుషుల్లో వుంటయ్ గానీ, పేర్లలో యేమున్నది ? లేకపోవడమేమిటి? అవిరెండూ పరస్పరం ఆశ్రయించుకునే వుంటయ్యనుకుంటే నిజానికి దూరంకాదేమో ... తనకెందుకనో యీక్షణంలో హాయిగావున్నది జీవితంలో యెన్నడైనా యిలాటి ఘడియలు గడచివుంటయ్యా ? ఏమో తనకుతెలియదు. అమ్మవొడిలో పడుకుని కమ్మగా పాలుత్రాగుతూ కాళ్లుఆడించుకొనేటప్పుడు ఏమైనా తనకిలాంటి నిశ్చలానందం కలిగిందేమో యెరగడు. అయినా యిన్నిమార్లు వచ్చే ఆనందానికి విలువ ఉండదు. బుద్ధితెలిసిన తరవాత జీవితంలో అందరికీ వొక్కసారి వచ్చిన ఆనందమే అమూల్యమైనది. అదియెందుకు వస్తుందో తనకిప్పుడు తెలిసింది.— సుశీలకూ తనకూ వున్న సంబంధం యేమిటో యెలాటిదో కూడా యిప్పుడే అర్థమయ్యింది అంతకంటే ఆమె తన కర్థమయేలాచేసిందంటే బాగుండదూ ? బలమైన ఏదోవొక సంఘటన జరిగితేగాని మనుషుల మనసుల్లో వున్న కొన్నిపొరలు విడిపోవు అది తనపట్ల నిజమయింది. దానికి కొంత సాహసంకూడా తోడ్పడిందేమో . అయినా ఆపాటి సాహసం అవసరమనే అనుకుంటాడు తను. ఆత్మవిశ్వాసం వున్నవారు ఎలా సాహసించినా సాఫల్యం అందుకోగలరు. తనకా నమ్మకంలేకపోవడం వల్లనే ముందుగా కొంత గిజగిజలాడాడు. నిజానికి అది వర్షం పడబోయేముందరి ఉక్కపోతలా వున్నది అంతే

తనలోవున్న విశ్వాసాలు, సంస్కారము ఒక రూపానికి రాకపోవడం మూలానే ఉదయం కాలేజీకి పోయేటప్పుడు అంత బాధ పడ్డాడు. ఏదైనా ఆలంబనం లేనిదే అల్లుకోవడం జగదుగదా ! తను అల్లుకోవాలనుకుంటున్న ఆశాలతకు సుశీలయే ఆలంబనమౌతుందని ఆ క్షణానే తనకు తోచింది. అది యథార్థమా, కాదా ? అని తేల్చుకోవడానికి చేసిన ప్రయత్నమే యీబాధ

అన్నిటికంటే ముందామె దర్శనం కాంక్షించాడు తను. అదికాకపోవడంతో నిర్విణ్ణుడై తిరిగి వచ్చాడు. కాని తనలో దాగివున్న ఆశాలేశం ఉత్సాహంతో కూడిన సాహసాన్ని రేకెత్తించింది; కర్తవ్యాన్ని ప్రబోధించింది. ఏదితను కావాలనుకున్నాడో ఆదిక్కుకే నడిచాడు.

సుశీల కనబడింది! సరాసరి కళ్లకు ఎదురుగానే నిలబడివుంది. ఆమెనుచూసి తను ఆగిపోలేదు మరింత వేగంతో ముందుకు నడిచాడు ఏదోశక్తి తన నాకర్షిస్తున్నట్టు అప్రయత్నంగా లాగబడ్డాడు. విద్యుత్తరంగాలు నరనరాల్లోను వ్యాపించి, విజృంభించి- ఉవ్వెత్తున విసిరికొట్టినట్లు త్రోసుకు వచ్చి పడ్డాడు. నిశ్చలంగా అలాగే నిలబడి చూస్తున్నది సుశీల తనలోని స్థైర్యాన్ని తుదకంటా పరీక్షిస్తున్నదా, అనిపించింది మొదట కాని తనలోలాగే ఆమెలోనూ యేదోకొంత సాహసం సహజంగానే పొటమరించి వుంటుందని సమాధానం చెప్పుకున్నాడు. ఒక్క క్షణం సేపు మౌనంగా ఆమె యెదట నిలబడ్డాడు. కాని కళ్లు వెతుక్కుంటూనే వున్నయ్.

కాలేజీలో కనబడే సుశీలకూ యీమెకూ చాలాతేడా వున్నది. ఈమెలో దైన్యం మూర్తీభవించినట్లున్నది ఆశ్చర్యంతో విప్పారిన ఆమెకళ్లల్లో జీవితపులోతుల్లోని మిలమిలలు మెరిసేతారల్లాగా తన హృదయాకాశపు సీమల్ని తాకుతున్నయ్ అణగివున్న వాంఛయేదో సన్నని కాంతికిరణంలా సూటిగా తన కళ్లల్లోకి పొడుస్తున్నట్లున్నది. అక్షరాలెరుగని మూగభావంలో మనసులు మాట్లాడుకొని పరిష్కారంకోసం పరితపించినట్లయింది. మరోక్షణానికి ఆమె కదిలి కిటికీకి చేరగిలబడి భీతహరిణాంగనలా బెదురుచూపులు చూసింది. తనకూ జాలివేసింది. అది ఆమెలోని శైశవమా ? బలహీనతా ? ఏదైవుంటుంది ? ఈరెండూ కావేమో... బలమైన భావావేశం అయివుంటుంది. ఆమెకు తనెలా కనబడుతున్నాడో, తనకు ఆమెకూడా అంతే. దేని పరిష్కారానికై ఉదయం అంతగా మథనపడ్డాడో, అది కొంతవరకూ తీరినట్లయింది. దానికి సమాధానం యెవ్వరు చెప్పాలి ? సుశీల సహజంగా చెప్పలేకపోవచ్చు, అణచుకోలేని ఆవేశం ఆమెను మైమరపింపజేసివుండవచ్చు. అన్నీ అర్థం చేసుకుని మసులుకోగల తాహతు కలవాడు తనే కనక ముందుగా పూనుకున్నాడు.— ఏమనిపిలవాలి ? అని కొద్దిక్షణాలు పెదవికొరికి ఆలోచించాడు. సహజమైన లాలిత్యపు సొబగులతో సొంపుగొలిపే మూడక్షరాల ముద్దుపేరుతోనే పిలవాలనుకున్నాడు అనుకున్నదే తడవుగా పెదవి కదిలిరానే వచ్చింది "సుశీలా" అని ఆమెకళ్లల్లోకి సూటిగా చూశాడు. ఎర్రగా పల్చగావున్న ఆమె పెదవులపై హాసరేఖ మెరియడంతో హృదయం చల్లబడింది. చెప్పాలనుకున్నదంతా నాలుక చివరికొచ్చేసింది

దాచుకోవలసినదీ, మాయజేసి మభ్యపెట్టవలసినదీ యేదీలేదు. అందుకే యింతవరకూఅతిపదిలంగా కాపాడుకుంటూ వచ్చిన తన జన్మరహస్యంతోపాటు అన్నీ చెప్పెయ్యాలనుకున్నాడు సుశీలను చూసింతరవాతనే తనకీ నిర్ణయం కలిగింది అవును, నిజమే - ఈనాడు ఏదో వొక స్వార్థాన్ని పురస్కరించుకొని కొన్ని రహస్యాలు దాచివుంచితే తను ఎవర్ని మోసగించినట్టు? ఆమెనా ! కాదు, తననే - ఎవరి సాహచర్యంతో జీవితంలో యెడనెడా సంభవించగల వొడుదుడుకుల్ని యెదుర్కొని సాఫీగా సాగిపోవాలని అడుగు వెయ్యబోతున్నాడో ఆవ్యక్తికూడా తనలాగే అనుకోవాలంటే ఆమెయెదట అభివ్యక్తం కావలసినవి మాయలూ - మర్మాలూ కావు. పవిత్రమైన హృదయం, నిష్కల్మషమైన మనస్సూను. మరి తనవంటి విశాలభావన ఆవ్యక్తికీవున్నదని యెలా తెల్సుకోవడం? ఆమెకళ్ళల్లో కనబడిన మిలమిల నీలిమలే అందుకు తార్కాణం. కాకపోతే ఆమె మొహంలో అంతటిదైన్యం, హృదయాన్ని పట్టియివ్వగల కరుణాపూరితమైన ఆచూపులు తనుచూడలేడు. ఏమైనా తన హృదయం విప్పినప్పుడుగదా యెదటిది స్పందించేది? అనే భావసంఘర్షణలోనే కిటికీదగ్గరగావచ్చి మరొక్కసారి 'సుశీలా' అని పిల్చాడు. ఆమె పెదవులపై చిందులాడిన చిరునవ్వే తన అభ్యర్థనకు అనుజ్ఞ యిచ్చినట్లయింది. చెప్పడం మొదలుపెట్టాడు.

తను కొత్తగాజీవితంలో అడుగుపెట్టాలనే ఆవేశంకలవాడుకనక మాటలుకూడా అందుకు

# సుశీల

తగినట్లుగానే నడిచిపోతున్నై. ఒకొక్కప్పుడు వాస్తవాన్ని గమనించక కేవలం ఆదర్శవాదిగానే మాట్లాడుకుపోతున్నానా అన్నంత అనుమానం కలిగింది. కాని సుశీల అలా అనుకున్నట్లు కనబడకపోవడంతో ముందుకు సాగాడు. అయితే ఆమెనించి తను తెల్సుకోవా లనుకున్నది బహుస్వల్పం. తను చెప్పినదానికి వొప్పుకుంటుందా, లేదా అనేదే సమస్య. అప్పుడుగాని తనకా వ్యక్తిపై ఒకవిధమైన గౌరవభావము, విలువ యేర్పడవు. సుశీలలా పెరిగినవారు వ్యక్తుల విలువలు గ్రహించలేరు. వారు కేవలం ఆర్థిక కారణాల ఆడంబరాలకు మాత్రమే వశీభూతులై వుంటారనిగదా యిన్నాళ్లూ తన నిర్ణయం? అది మారాలంటే సుశీల తను చెప్పింది వొప్పుకోవాలి! అప్పుడు గాని వారి మనసుల్లో వున్న యాంత్రికభావాలు సాంతం అడుగంటిపోవు. అందుకని వారిలో వున్న మానవత్వాన్ని మేల్కొల్పి ఆవేశాన్ని రెచ్చగొట్టాలి! వీట్లల్లో యేది అణగి మరేది తలయెత్తుతుందో తనప్పుడు గ్రహించాలి. దానికి తగినట్లుగానే తను మాట్లాడుకుపోతున్నాడు.

కాలేజీ జీవితంనించి కడపటి సంఘటన వరకూ అన్నీ చెప్పాడు. అప్పట్లో ఆమెను గురించి తనేమనుకొన్నది, ఆమె తనను గురించి యెలా అనుకోవడానికి అవకాశం వుండేదికూడా వివరించి, 'ఏమంటావ్?' అని ఆమెను ప్రశ్నించాడు 'అవును'న్నది సుశీల 'ఇప్పుడూ అంతేనా' అన్నాడు. 'కాదు' అన్నది. ఆమాత్రం ఆసరాజూసుకుని ప్రస్తుతపు తనభావాలేమిటో వివరించి చెప్పాడు. 'అయితే యిదవరకటిభావాలు మార్చుకోడానికి నువ్వు సిద్ధమేనా?' అని సూటిగా అడగటంతో ముందుగా కొంత ఉక్కిరిబిక్కిరయినట్టయింది సుశీలకు తరవాత తమాయించుకుని 'అవును సిద్ధమే' అని జవాబిచ్చింది. మనసు కొంత కుదటబడింది "లోకాపవాదుకి భీతిల్లక నీతో వొకవిషయంగురించి చర్చించాలని వచ్చాను ఏమంటావ్?" అన్నాడతను. ఆమె జాలిగా చూసింది. 'ఆమెను ఆలంబనంగా తీసుకుని తనలోభావాల్ని యెలా రెచ్చగొట్టారో, అందుకు తనెంతటి బాధతో యిక్కడికి వచ్చాడో ఉన్నదున్నట్టు బైటపెట్టాడు

"అవును నాకూ అలాగే చెప్పారు" అన్నది సుశీల "వారికి యేమని సమాధానం చెప్పావ్?" అనడిగాడతను "అచ్చంగా యీ మాటలే నాన్నగారితో చెప్పా"నన్నది సుశీల. తనతో చెప్పగలిగినంతటి సాహసం వుండి వుండకపోవచ్చు అనుకున్నాడు. "మన హోదాకు తగినవాళ్ళు. తప్పక వొప్పుకోవా లన్నాడు నాన్న" అన్నది తనంతట తానే వారి మనస్తత్వాన్నిబట్టి అది నిజమే కావచ్చు కాని, తను ఏ మానవత్వాన్ని ఆధారంగాగొని కొన్ని నిర్ణయాలు చేసుకోవా లనుకుంటున్నాడో అది కొంత లోపించుతున్నట్టు తోచింది. ఈ హోదాలు, పదవులు అనేవి కాలం తీర్పుకి కట్టుబడి స్థాయి తప్పుతూ వుంటయ్ ఆ కాలమే మానవత్వానికి మెరుగులు దిద్దుతుంది. అందుకని తననుగురించిన అసలు రహస్యం బైటపెట్టి, ఆమె నిశ్చయంలో యథార్థం యెంత వున్నదో పరీక్షించి తెల్సుకోవాలనుకున్నాడు 'అయితే నేనొక రహస్యం చెప్తాను వింటావా?' అన్నాడు తను. 'ఏమిటది?' అన్నట్లు కళ్ళు పెద్దవి చేసి చూసింది సుశీల అనుకున్నదంతా చెప్పనే చెప్పాడు. 'తనకు బాల్యంలోనే తల్లిదండ్రుల వియోగం, తరవాత శ్రీనివాసరావు గారితో కలిగిన సంబంధం— అంతా మౌనంగానే విన్నది సుశీల. మరొక్క రహస్యం కూడా చెప్పాలన్నాడు. ఆమె కళ్ళల్లో ఆశ్చర్యం రెట్టింపయింది. ఆర్థిక విలువలకు సంబంధించినంత వరకు తన బ్రతుకంతా పరాధీనమన్నాడు స్వశక్తిపై సొంత కాళ్లమీద నిలబడగలిగే వరకూ తనకేమీ హోదా లేదన్నాడు. ఈ రహస్యం బైటపెట్టినట్టు తెలిస్తే రావుగారి దగ్గిర్నుంచి తన కొక దమ్మిడీ కూడా దక్కదన్నాడు. 'మరేమంటావ్?' అన్నట్టు ఆమె మొహంలోకి చూశాడు 'మంత్రగాడి యెదట వున్న తాచుపాములా తల దించేసింది సుశీల. తన సిద్ధాంతాల నాగస్వరపు నొక్కుల్లో తిరిగి మేల్కొల్పాడు. కాని ఆశించిన సమాధానం అందలేదు. తను నిరుత్సాహం పొందలేదు, కాని ఆలోచించుకోవడానికి ఆమెకు కొంత అవకాశం యివ్వాలన్న తలంపుతో వెళ్లిపోతున్నాడు. వెనకనించి 'సుగుణా!' అన్న పిలుపు వినబడింది అది పిలుపు అనేకంటే హృదయం చీల్చుకువచ్చిన 'అంతర్నాదం' అనడం బాగుంటుందేమో. తను ఇన్నాళ్లూ పడిన ఆవేదన అంతా ఆ పిలుపుకోసమే. అడుగులు వేసుకుంటూ అటే వెళ్ళాడు. "అయితే నేను వొప్పుకున్నాను" అన్నది సుశీల అదే ఆమె జీవితం గురించి చేసుకొన్న దృఢనిశ్చయం తనకు కావలసిందీ అదే ఆమెకూ తనకూ వున్న సంబంధ మేమిటో స్థిరపడిపోయింది! ఇంక యెవరడ్డినా అది సడలిపోవడం కల్ల మానవత్వాన్ని పురస్కరించుకొన్న విలువలు మనుష్లని యెంతటి ఔన్నత్యానికి తీసుకుపోగలవో ... అనుకుంటూ తన నిశ్చయాన్ని ఆమెకు మరొకసారి తెల్పి అక్కణ్ణించి తిరిగి వచ్చేశాడు.

## 15

సుగుణభూషణుడు కుర్చీలోనుంచి లేవబోతూవుండగానే చరాల్ని తలుపు తోసుకుని గదిలో అడుగుపెట్టాడు రావుగారు. ఆయన అంత తీవ్రతలో రావడం అతడెన్నడూ చూడకపోవడంతో ముందు కొంచెంగా కలవరపడినా తరవాత తమాయించుకుని ప్రక్కకు తొలిగి డ్రాయరుకు ఆనుకొని నిల్చున్నాడు. అప్పటికి రాత్రి కొంచెం పొద్దే పోయింది అయినా అతడు రాగానే యింట్లో యెవ్వరున్నారో లేరో తెల్సుకోకుండానే సరాసరి గదిలోకి వెళ్ళిపోయాడు మధురస్మృతులబరువుల్లో మునిగిపోయాడు.

చూస్తే రావుగారు ఇంట్లోనించి కాక యెక్కణ్నించో యెవ్వరితోనో వాదులాడి పంతం నెగ్గించుకునేధోరణిలో యిక్కడికి తిరిగివచ్చినట్టున్నారు కొంత సూక్ష్మంగా పరిశీలించినతరవాతఅతడూహించుకున్నదది. ఏదో ప్రత్యేకమైనపని వుంటేగాని తను ముందుగా మాట్లాడే అలవాటులేదు. బల్లపై వున్న యేదో పుస్తకం దులిపి షెల్ఫులో పెట్టబోతూవుండగా వెనకనించి గద్దించినట్టుగా యిలా అన్నారు రావుగారు., "జడ్జీగారి సంబంధంగురించి యేమాలోచించావోయ్?" అని

'ఇదేమిప్రశ్న' అన్నట్టు ఆశ్చర్యంతో ఆయన మొహంలోకి తేరిపారజూశాడు సుగుణభూషణుడు. వెంటనే తల దించేసుకుని పుస్తకంలోని పేజీలు తిప్పుతూ యిలా సమాధాన మిచ్చాడు.

"నిన్ననుమీతో చెప్పేశానుగా, వొప్పుకుంటానని. అయినా ఆ సంగతి యిప్పుడెందుకు? . అని రావుగారి మొహంలోని తీవ్రత మరింత హెచ్చింది.

బహిష్టు!



ఎంతకాలం నుంచి నిలిచి పోయినా 'కుమారి' (Tabs) శీఘ్రంగా తిరిగి చక్కపర్చును. Plain రు.3/-
Special రు. 5/-
Extra - Special రు. 8/- (వి. పి. అదనం)
Mrs DEVEE, F D S. (M P)
Calcutta-40
ఈ క్రిందిచోట దొరకును.—
INDO MEDICAL SUPPLIES,
29 Vaidyanadha Mudali St,
G T, Madras,

"లాభం లేదు అయిందేదో అయిపోయింది ఇప్పుడు నీ నిర్ణయం మార్చుకోవాలి! ఆ సంబంధం ఖాయమవడానికి యెంతమాత్రం వీల్లేదు" అనడంతో కొరడ్వాతో కొట్టినట్టయింది సుగుణభూషణుడికి. అదిరిపడి ఆయనవంక జూశాడు. ఇలా యెందుకు అంటున్నాడో అర్థం కాలేదు కొద్దిక్షణాలకుగాని అతను తేరుకోలేదు అసలు సంగతి యేమిటో తెలుసుకుందామని నిదానంగానే అడిగాడు "మీ రిప్పుడు ఇలా యెందుకు అంటున్నారో నా కర్థం కావడంలేదు మీ సలహాపైనే నిన్నను వొప్పుకున్నాను మరి యివ్వాళ మీ రే వద్దనడానికి కారణం యేమిటో కూడా బోధపడ్డంలేదు" అని—
"కారణాలు చాలా వున్నయ్ అయినా నీ కనవసరం ఈ సంబంధం వొప్పుకోడానికి మాత్రం వీల్లేదు జడ్జీగారు మనల్ని నిలువునా మోసం చెయ్యాలని చూశాడు" అన్నాడు రావుగారు "మోసం" అనే మాట వినేసరికి అతని అభిమానం దెబ్బతిన్నట్టయింది. "ఏమిటది?" అని వెంటనే అడిగాడు

"ఏమున్నది? నిన్నటికీ యివ్వాల్టికీ ఆయన ధోరణే మారిపోయింది ఏదో నెపంతో పిల్లల్ని ఉసికొల్పి, వాళ్లిద్దరూ యిష్టపడ్డారని వంకబెట్టి కట్నాలూ, కానుకలూ లేకుండా చేసెయ్యాలని చూస్తున్నాడు. అందుకు నేను వొప్పుకోలేదు నువ్వూ వొప్పుకోకూడదు రేపీపాటికి దీని తాతలాంటి మరో సంబంధం వస్తుంది" అన్నారాయన. అదా కారణం, అన్నట్టు తల పంకించాడు సుగుణభూషణుడు. గొప్పపాటు కాలం ఆలోచించినట్టున్నాడు తెరదించినట్టు అంతా అర్థమయింది తండ్రిది కేవలం ఆవేశం మాత్రమేనని ఆలోచన కొంచెమైనా లేదని గ్రహించుకున్నాడు—
"అయితే జడ్జీగారన్నమాట బాగానే వున్నదిగా" అని సాగదీశాడు వ్యవహారం మాటాడే ధోరణిలో అది ఆయనగారి ఆవేశాన్నికి యింధనం జతచేసినట్లయింది; యిలా రగిలింది. "అది వట్టి చవకబారు నిర్ణయమని చెప్పేశాను ఇంక బాగోగులమాట విచారించేది సున్న. ఇటువంటి పద్ధతులు నాకసలు నచ్చవు వెకిలి మనుషులూ, వెకిలి వేషాలూను" అన్నాడు, చీదరించుకుంటున్నట్టు మాటలధోరణి మార్చి తన నిర్ణయమేదో వొక్క ముక్కలోనే చెప్పెయ్యాలని యిలా అన్నాడు సుగుణభూషణుడు "అయినా నేనెందుకు వొప్పుకుంటున్నాను అన్నీ వొకతీరానికి వొచ్చేశాక ఇప్పుడు కాదనడం నావల్ల కాదు. నమ్మించి వాగ్దానం చెయ్యడం కూడా జరిగింది. ఇప్పుడు కాదనడం ప్రమాదం క్షమించండి నేనే ముందు సాహసించాను. నేను వొప్పుకుంటున్నట్టు జడ్జీగారి అమ్మాయితో చెప్పేశాను" అంటూవుండగానే, "ఛీ ఏమిటి నీమాటలు?" అంటూ కసిరికొట్టాడు రావుగారు అతడు వెనకాడక అంతా చెప్పేశాడు "అవును నిజమే మొదట్లో నాకూ యిష్టం లేదు అందుకనే ఆనాడు మీతో అలా చెప్పాను కాని యీవిషయంలో మాత్రం తప్పక వొప్పుకు తీరాలని మీరన్న తరవాత కాదనలేక 'సరే' అన్నాను. మీ మాటకు భయపడి ఏంజెయ్యాలో తోచక నా పరిస్థితి చెప్పి ఆమెన్నే అడిగి తేల్చుకోవాలని వెళ్లాను వొప్పుకున్నది సుశీల. ఇప్పుడు కాదంటే, ఆగేదేమీ, లేదు రావుగారు ఆగ్రహంతో గుర్రుమని చూశారు వ్యవహారం తలకుమించి పోతోందనేకత్తు ఆయన కళ్లల్లో స్ఫురిస్తోంది "మన్యా నీ పెత్తనమేమిటి బోడి పెత్తనం? కాదన్నదల్లా అవునన్నమేనా తెలివి? నా యిష్టంలేకుండా యీసంబంధం చేసుకుంటే నా ఆస్తిలో దమ్మిడీకూడా దక్కదని తెలుసా?" అని గర్జించాడు సుగుణభూషణుడిలో ఉద్రేకం లేదు మరింతశాంతంగా చెప్పుకుపోతున్నాడు

"అదొక్కటేగా మీ చేతిలో వజ్రాయుధం? అయినా ఫరవాలేదు మీదయవల్ల నా బ్రతుకు నేను బ్రతగ్గలస్థితిలోకి వచ్చాను ఈ సంగతీ ఆమెకు చెప్పేశాను. నాజన్మరహస్యం చెప్పాక అంతా ఆలోచించుకుని వొప్పుకున్నది సుశీల నాకు భోగభాగ్యాలు లేవని, నాజీవితానికి ఆర్థికపు విలువ లేదని చెప్పాకే వొప్పుకున్నాం ఇప్పుడు కాదంటే ఆగిపోయేదేమీ లేదు అనవసరంగా మాలో లేనిపోని ఆశలు రగిల్చి కోర్కెలు రెచ్చగొట్టి అవన్నీ వొకతీరానికి తెచ్చుకున్నాక కాదనడంలోని ఔచిత్యం మీకే తెలుసు సుగుణభూషణుడు చెప్పడం మానేశాడు; రావుగారు అణచుకోలేని ఆవేశంతో అటూ యిటూ తిరుగుతున్నారు

ఎవరో వొక వ్యక్తి కొంకికర్ర చేతబట్టుకుని మెల్లగా అడుగులు వేసుకుంటూ మెట్లు యెక్కి గదిగుమ్మంలో అడుగు పెట్టడం, ముసిముసి నవ్వుల ముసుగుల చాటునించి మెత్తని మాటల మూటలు విప్పడం వొక్కసారే జరిగింది—"విన్నాను అంతా విన్నాను. టీపార్టీ కాగానే అమ్మాయికి యేదో చెప్పాలని యింటికి వచ్చాను కాని అదే నాకు చెప్పింది జరిగిందంతా చెప్పింది. పిల్లల యిష్టమే నా యిష్టం ఇప్పటికే నాది అదే మాట, చాలా గొప్ప రహస్యం దాచి పెట్టారు బావగారు!" అంటూ ఆయనవంక అదోలా నవ్వుతూ చూశారు. రావుగారి సమాధానం అపేక్షించకుండానే తిరిగి యిలా అన్నారు జడ్జీగారు. మిగతా వ్యవహారాలు మనం మాట్లాడుకుందాం, అమాయికపు పని మనస్సుల్ని బాధపెట్టడ మెందుకూ? రేపు కలుసుకుంటాను. మరి శెలవు!' అని కదలబోతూ సుగుణభూషణుడివంక చూసి, 'వెళ్లొస్తా నాయనా!' అన్నారు. ప్రతివచనంగా అతని పెదవులపై చిరునవ్వు మాత్రం మెరసింది. వెళ్లిపోతున్న జడ్జీగారివంక తీక్షణంగా చూసి చకచకా లోపలికి వెళ్లిపోయాడు రావుగారు.

(అయిపోయింది)

సినిమా చాలా బావుంటుందని చెప్పి అతడు తన స్నేహితుణ్ణి తీసుకొని వెళ్లాడు. స్నేహితుడు సినిమా చూస్తున్నంతసేపు ఏమీ బాగా లేదని నసుగుతూనే ఉన్నాడు. అతడు ఎలాగయినా స్నేహితుని సమాధానపరచాలని ప్రయత్నించసాగాడు.

"అనుకున్నంత బాగా లేకపోయినా, మొత్తంమీద బాగానే ఉన్నది ఈమధ్యన ఎప్పుడూ ఇలాంటి పిక్చరు రాలేదు. మొత్తానికి సినిమాపరిశ్రమ అభివృద్ధి పొందుతున్నదనే చెప్పవచ్చు"

"అవునవును. మొదటి రోజుల్లో బొమ్మలు ఊరికే కదుల్తూ ఉండేవి. ఆ తరువాత మాట్లాడటం కూడా ఆరంభమైంది. ఇప్పుడు ఈసినిమాతో వాసన వెయ్యటం కూడా ఆరంభంకాబోతున్నట్లున్నది"